## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:61 | మంగళవారం , సెప్టెంబర్ 23, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పాలనలో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్





- సాంకేతికతతోనే ప్రజలకు పాలన చేరువ
- వాట్సప్ గవర్నెన్సుతో 751 పౌరసేవలు
- విశాఖలో 28వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సు
- సైబర్ సెక్యూరిటీ కీలకమని సీఎం వ్యాఖ్య
- క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్న ఏపీ
- సంజీవని ప్రాజెక్టు దేశవ్యాప్తానికి అవకాశం
- స్వదేశీ ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్ కావాలి
- స్పేస్, డ్రోన్, మెడ్ టెక్ పార్కులపై దృష్టి

2లో

# దేవీ నవరాత్రులు ఘనారంభం

- బాల త్రిపురసుందరి దేవిగా అమ్మవారి దర్శనం
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం ప్రత్యేక దర్శనం
- భక్తుల సౌకర్యాలపై ఏర్పాట్ల పరిశీలన
- భక్తుల రాకపోకలకు ప్రభుత్వం చర్యలు
- రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోరిన ఆకాంక్షలు



విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారు బాల త్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయాన్నే దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.

పేజి 2లో ▶

## డిప్యూటీ సీఎం పవన్‌తో మంత్రి లోకేశ్ భేటీ.. రాజకీయ అంశాలపై చర్చ



అమరావతి: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కలిశారు. శాసనసభ సమావేశాల విరామ సమయంలో పవన్ ఛాంబర్‌కు వచ్చిన లోకేశ్.. ఈనెల 25న నిర్వహించే డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు.

పేజి 2లో ▶

## సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్: దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ. 1,95,610 ఇవ్వనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు.

పేజి 2లో ▶




## యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- మైదాన ప్రాంత గిరిజన గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా గుర్తించాలి
- నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడింది తెలుగుదేశమే
- గిరిజనులలో అక్షరాస్యత పెంపునకు ప్రత్యేక చర్యలు అవసరం
- కోవూరులో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి
- కేంద్ర, రాష్ట్ర నిధులతో అభివృద్ధి సాధ్యం




## అలాంటి వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలి: డిప్యూటీ సీఎం పవన్



అమరావతి: పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపై మరోసారి సమీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. పేజి 2లో ▶

## జీఎస్టీ సంస్కరణలు.. పేద, మధ్య తరగతి ప్రజలకు వరం: ఎంపీ పురందేశ్వరి



## ఆప్కో పండుగ బొనాంజా

- చేనేత వస్త్రాలపై 40 శాతం డిస్కౌంట్
- నేతన్నలు, వినియోగదారులకు మేలు: మంత్రి సవిత
- దసరా, దీపావళి నేపథ్యంలో భారీ డిస్కౌంట్
- అన్ని ఆప్కో షోరూమ్ లలో విక్రయాలు
- చేనేత పరిశ్రమ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వ ప్రత్యేక దృష్టి
- ఇంటిల్లపాది చేనేత దుస్తులు ధరించి పండగలు ఘనంగా జరుపుకుందాం



దసరా, దీపావళి పండగల నేపథ్యంలో చేనేత వస్త్రాల కొనుగోలుపై ఆప్కో 40 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేత పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సవిత తెలిపారు. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత వస్త్రాల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు.

పేజి 2లో ▶

## జీఎస్టీ తగ్గింపు జిత్తులమారి వేషం : వైఎస్ షర్మిల

జీఎస్టీ పేరుతో దోచింది కొండంత, కానీ తగ్గింపు గోరంత అని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఎనిమిదేళ్లలో మోడీ మోపిన 'గబ్బర్ సింగ్ ట్యాక్స్' భారం అక్షరాల రూ. 55.44 లక్షల కోట్లు అని, అయితే 2.0 సంస్కరణల ముసుగులో తగ్గింపు విలువ కేవలం రూ. 2.5 లక్షల కోట్లేనని ఆమె ఎక్స్‌లో తెలిపారు.జీఎస్టీ పేరుతో చేసిన లోతైన గాయానికి అయింట్మెంట్ రాయాలని చూసే బీజేపీ బ్యాండ్-ఎయిడ్ రాజకీయాలను దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరని ఆమె అన్నారు. జీఎస్టీపై మోడీ గారివి జిత్తులమారి వేషాలని, ఇన్నాళ్లు పన్నుల మోత మోగించి సామాన్యులను గుల్ల చేసి,

పేజి 2లో ▶

## జీఎస్టీ సంస్కరణల పండుగ : లంకా దినకర్

- 4 కేటగిరీల నుంచి 2 కేటగిరీలకు జీఎస్టీ రేట్ల తగ్గింపు
- ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సానుకూల తీర్మానం చేసిన తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు: దినకర్
- ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, పొదుపు పెరుగుతుంది
- నిత్యావసరాలు, బీమా, వైద్యం, విద్యపై భారం తగ్గుతుంది
- సులభతర వాణిజ్యం, సామాన్యులకు ప్రయోజనం లక్ష్యం

2లో

# సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ. 1,95,610 ఇవ్వనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు.

“సింగరేణి సంస్థలోని 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ. 819 కోట్లు బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ. 5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలి” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# సమ్మక్క సాగర్ ప్రాజెక్టు..

## ఎన్‌వోసీ జారీకి ఛత్తీస్‌గఢ్ సీఎం అంగీకారం!



రాయ్‌పుర్: ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్‌ని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం కలిశారు. గోదావరిపై తెలంగాణ చేపట్టిన సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి నిరభ్యంతర పత్రం జారీ చేయాలని ఆయన్ను కోరారు. ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే ప్రాంతానికి పరిహారం ఇస్తామని తెలిపారు. సహాయ, పునరావాస చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో ఈ ప్రాజెక్టుకు ఎన్‌వోసీ జారీకి ఛత్తీస్‌గఢ్ సీఎం సూత్రప్రాయంగా ఆమోదం తెలపడంతో తెలంగాణ తరఫున ఆయనకు ఉత్తమ్ ధన్యవాదాలు చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎన్‌వోసీపై చర్చించేందుకు తనకు సమయం ఇవ్వాలని కోరుతూ సీఎం విష్ణుదేవ్ సాయ్‌కు ఇటీవల ఉత్తమ్ లేఖ రాసిన విషయం తెలిసిందే.

తెలంగాణలో నీటి లభ్యతను పెంచేందుకు గోదావరిపై 6.7 టీఎంసీల సామర్థ్యంతో సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాజెక్టు వెనుక జలాల వల్ల ఛత్తీస్‌గఢ్‌లో కొంత భూభాగం ముంపునకు గురవుతోంది. ముంపు ప్రాంతంలో భూసేకరణ, పరిహారం చెల్లించే విషయంపై ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు. ఇదే అంశంపై ఎన్‌వోసీ జారీలో సీఎం సహకారం గురించి ఉత్తమ్ ఇటీవల ఛత్తీస్‌గఢ్ సీఎంకు రాసిన లేఖలో ప్రస్తావించారు.

# మీ సమస్య పరిష్కరించకుంటే స్థానిక ఎన్నికలు బహిష్కరించండి: కేటీఆర్



**స్థానిక ఎన్నికలు బహిష్కరించడం ద్వారా ఈ సమస్య దిల్లీకి చేరుకుంటుందని చెప్పారు.**

**గతంలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వేసినప్పుడు కూడా అలైన్‌మెంట్‌ను మార్చారని కేటీఆర్ తెలిపారు.**

**భూమి కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వడంపై పోరాటం చేయవచ్చని సూచించారు.**

హైదరాబాద్: నల్గొండ, సూర్యాపేట జిల్లాకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐకమత్యంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాల ట్రిపుల్ ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి సమస్యలు విన్నవించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ సమస్య పరిష్కరించకపోతే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు బహిష్కరించడం వల్ల మీ సమస్య దిల్లీకి వెళ్తుంది. అసెంబ్లీలో మాకు మైక్ ఇవ్వట్లేదు. మైక్ ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం భయపడుతోంది. కత్తి వాళ్ల చేతిలో పెట్టారు.. మమ్మల్ని యుద్ధం చేయమంటున్నారు. కాంగ్రెస్ నేతల భూముల్లో రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేంకాదు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్ట వంకర్లు తిప్పారు. గతంలో ఓఆర్ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమి ఇచ్చారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయొచ్చు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దాం” అని కేటీఆర్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు జగదీశ్‌రెడ్డి, కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మొదటిపేజీ తరువాయి

గిరిజనుల సంక్షేమం కోసం యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శాసనసభలో కోరారు. అడవులు, పర్వతాల్లో ఉన్న గిరిజన తండాలనే కాకుండా, మైదాన ప్రాంతాల్లో ఉండే గిరిజన గ్రామాలను కూడా షెడ్యూల్ గ్రామాలుగా గుర్తిస్తే కేంద్ర, రాష్ట్ర నిధులతో గిరిజన కాలనీలు అభివృద్ధికి నోచుకుంటాయని ఆమె అన్నారు. గిరిజనుల వెనకబాటుతనంపై మాట్లాడిన ఆమె, నెల్లూరు జిల్లాలో యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేష్ గిరిజనులకు యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని గుర్తు చేశారని తెలిపారు.

నాటి నందమూరి తారక రామారావు నుంచి నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు గిరిజనులను ఆదుకున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమే అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గిరిజన కాలనీలు, లంబాడి తండాలు, చెంచు గుడ్యాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్య, వైద్యం అందించడమే కాకుండా, గిరిపుత్రులు ఆర్థికంగా ఎదగడం కోసం అనేక ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.

నేటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజుల్లో కూడా గిరిజనులలో దాదాపు 80 శాతానికి పైగా నిరక్షరాస్యులుగా ఉండడం బాధాకరమని ఆమె అన్నారు. 2011 లెక్కల ప్రకారం కోవూరు నియోజకవర్గ పరిధిలో 138 గిరిజన గ్రామాలుంటే దాదాపు 45 వేల మంది జనాభా ఉన్నారని, మైదాన ప్రాంత గిరిజన గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా ప్రకటిస్తే అత్యంత వెనకబడి ఉన్న యానాదుల జీవన ప్రమాణాలు పెంచవచ్చన్నారు. యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే సీనియర్ ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడానికి వీలవుతుందన్నారు. కోవూరు నియోజకవర్గంలో గిరిజన గురుకుల పాఠశాలలు ఉన్నప్పటికీ, ప్రత్యేక ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఆమె అన్నారు.

# పాలనలో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్

మొదటిపేజీ తరువాయి





పాలనలో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ అత్యంత ముఖ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు, సాంకేతికతతోనే ప్రజలకు పాలన చేరువ అవుతుందని స్పష్టం చేశారు. విశాఖలో నిర్వహించిన 28వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సులో పాల్గొన్న సీఎం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి సాంకేతికతలు కీలకమని తెలిపారు. ఈ-సేవ, మీ-సేవ, ఈ-ఫైల్స్, ఈ-కేబినెట్ వంటి కార్యక్రమాలతో పాలన వేగవంతమైందని గుర్తుచేశారు.

మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా మొత్తం 751 పౌరసేవలు అందిస్తున్నామని, పాలనను ప్రజల మొబైల్ వరకూ తీసుకెళ్లామన్నారు. సాంకేతికత కారణంగా పొరుగు రాష్ట్రాలతో పోటీ పెరిగిందని తెలిపారు. ఏపీలో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ తో కలిసి క్వాంటం వ్యాలీ ఏర్పాటుచేస్తున్నామని, క్వాంటం కంప్యూటర్లతో విద్య, వైద్య రంగాలకు మేలు కలుగుతుందని చెప్పారు.సంజీవని ప్రాజెక్టు ద్వారా వైద్య సేవలను టెక్నాలజీతో అనుసంధానం చేశామని, బిల్ గేట్స్ ఫౌండేషన్ తో డిజిటల్ హెల్త్ రికార్డులు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు దేశవ్యాప్తంగా అమలుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ ఉత్పత్తుల నినాదాన్ని స్వాగతిస్తూ, దేశీయ ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్ కావాలని ఆకాంక్షించారు.బీపీఓలతో యువతకు ఉద్యోగాలు కల్పించామన్నారు, కానీ ఇప్పుడు యాప్ ల ద్వారా ఆర్థిక లాభాలు విదేశాలకు వెళ్తున్నాయని దానిపై దృష్టి పెట్టాలన్నారు. సెమికండక్టర్ పరిశ్రమ ఏపీకి కేటాయించడంపై ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. సమీప భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్కుల ద్వారా ఏపీ దేశ అభివృద్ధిలో ప్రధాన భాగస్వామి అవుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా డిజిటల్ ఏపీ సంచికను సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కె.విజయానంద్, కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ, రాష్ట్ర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు.. పేద, మధ్య తరగతి ప్రజలకు వరం: ఎంపీ పురందేశ్వరి

మొదటిపేజీ తరువాయి

రాజమహేంద్రవరం: జీఎస్టీ సంస్కరణలు పేద మధ్య తరగతి ప్రజలకు ఒక వరమని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. స్థానిక దేవీచౌక్‌లో శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి 92వ దేవీ నవరాత్రి మహోత్సవాల ప్రారంభం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. దేవీ శరన్నవరాత్రులు ప్రారంభమైన వేళ ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలు తీసుకు రావడం ఆనంద దాయకమన్నారు. శరన్నవరాత్రుల సమయంలో జీఎస్టీ తగ్గించి, ప్రజలకు మంచి చేసిన ప్రధాని మోదీ నిండు నూరేళ్లు అయోరారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు.

# దేవీ నవరాత్రులు ఘనారంభం

మొదటిపేజీ తరువాయి

ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన తాగునీరు, మజ్జిగ స్టాళ్లు, క్యూ లైన్లు, పారిశుద్ధ్యం, భద్రతా చర్యలను మంత్రి స్వయంగా పరిశీలించారు.

రాష్ట్ర వ్యాప్తంగా అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులు, రాష్ట్ర ప్రజలందరిపై దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

**ఇంద్రకీలాద్రిపై యాగశాల, పూజా మంటపం ప్రారంభం**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై నూతనంగా నిర్మించిన రాతి యాగశాల, పూజా మంటపాలను దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, శాసన సభ్యులు సుజనా చౌదరి ఈరోజు ప్రారంభించారు. యాగశాలను దాత సంగా నరసింహారావు నిర్మించారు. ఇకపై చండీ హోమం యాగశాలలోనే నిర్వహించనున్నారు. పూజా మంటపంలో అన్ని పూజా కార్యక్రమాలు జరుగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ డాక్టర్ హరి జవహర్ లాల్, దేవదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్, ఆలయ కార్యనిర్వాహణాధికారి శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు జిత్తులమారి వేషం : వైఎస్ షర్మిల

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడేదో నవశకం ఆరంభమని, నవతరమని, ఆత్మనిర్భరత లాంటి శుద్ధపూస మాటలు మోడీ గారు మాట్లాడుతుంటే, వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలు చేపట్టిన సామెత గుర్తుకు వస్తుందని ఆమె వ్యాఖ్యానించారు. జీఎస్టీ తాజా సంస్కరణలు బీజేపీ చేసిన ఆర్థిక గాయాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

## జీఎస్టీ సంస్కరణల పండుగ : లంకా దినకర్

మొదటిపేజీ తరువాయి

56వ జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం మేరకు జీఎస్టీ సంస్కరణల అమలు సందర్భంగా ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఛైర్మన్ కేక్ కట్ చేసి, పలువురికి మిఠాయిలు పంచారు.

ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ, 4 కేటగిరీలైన 5%, 12%, 18%, 28% నుంచి 2 కేటగిరీలైన 5% మరియు 18%కి జీఎస్టీ రేట్లను పునర్వ్యవస్థీకరించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా జీఎస్టీ సంస్కరణలకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సానుకూల తీర్మానం చేసిన మొదటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంస్కరణలను ప్రకటించిన తర్వాత, దేశంలోని 90% కుటుంబాలకు కొనుగోలు శక్తి పెరుగుతుందని, నిత్యావసరాలపై రోజువారీ జీవన వ్యయం తగ్గి పొదుపు పెరుగుతుందని ఆయన తెలిపారు. దసరా, దీపావళి పండుగలకు ముందే ప్రజలకు ఇది డబుల్ దమాకా లాంటి కానుకని అన్నారు.

ఈ సంస్కరణల వల్ల జీవిత, ఆరోగ్య బీమా ఖర్చుల నుంచి భారీగా పొదుపు సాధ్యమవుతుందని, ఆహారం, ప్రాణాలను రక్షించే మందులు, వైద్య పరికరాలు సున్నా లేదా 5%కి, పాఠశాల పిల్లలకు అవసరమైన పుస్తకాలు ఇతర సామగ్రి కూడా సున్నా లేదా 5%కి తగ్గించారని పేర్కొన్నారు. వ్యవసాయ అవసరాల కోసం ట్రాక్టర్లు, నిర్మాణ అవసరాల కోసం సిమెంట్ ప్రస్తుత 28% నుంచి 18%కి తగ్గించారని లంకా దినకర్ కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధాన ఉద్దేశ్యం సులభతర వాణిజ్యం కోసం ఊతమిస్తూ, జీఎస్టీ సంస్కరణలతో మన దేశంలోని సామాన్యులకు ప్రయోజనం చేకూర్చడం, సరసమైన ధరకు అవసరమైన వస్తువులను, సేవలను సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, ఆదోని శాసన సభ్యులు పార్థసారథి, ప్రణాళిక, వైద్య ఆరోగ్య, చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆప్కో పండుగ బొనాంజా

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర, జాతీయ స్థాయిలో చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహిస్తూ, చేనేత దుస్తుల వినియోగం పెంచడానికి భారీ డిస్కౌంట్లు అందజేయడంతో పాటు, ఈ-కామర్స్‌లో అమ్మకాలు పెట్టిందని చెప్పారు. నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేనేత దుస్తులను డోర్ డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో ఉన్న 92 ఆప్కో షోరూమ్‌లలో ఈ డిస్కౌంట్ లభిస్తుందని పేర్కొన్నారు. ఇంటిల్లిపాది చేనేత దుస్తులు ధరించి, దసరా, దీపావళి పండగలను తెలుగింటి సంప్రదాయంలో ఘనంగా నిర్వహించుకోవాలని ప్రభుత్వం ఆశిస్తోంది.

ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి సవిత, చేనేత వస్త్రాలపై 40 శాతం డిస్కౌంట్‌తో వినియోగదారులకు ఆర్థికంగా ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. అదే సమయంలో చేనేత దుస్తుల అమ్మకంతో నేతన్నలకు కూడా ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. పండుగలను దృష్టిలో పెట్టుకుని వినియోగదారులు, చేనేతల కుటుంబాల్లో ఆనందాలు నింపడమే లక్ష్యంగా 40 శాతం డిస్కౌంట్ అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. చేనేత వస్త్రాలు తెలుగింటి సంప్రదాయానికి నిలువెత్తు ప్రతిబింబమని, ఇంటిల్లిపాది చేనేత దుస్తులు ధరించి నేతన్నలకు అండగా నిలుద్దామని, దసరా, దీపావళి పండగలను సంతోషంగా జరుపుకుందామని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

## డిప్యూటీ సీఎం పవన్‌తో మంత్రి లోకేశ్ భేటీ.. రాజకీయ అంశాలపై చర్చ

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలో జరిగిన భారీ నియామకం కావటంతో.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేయాలని భావిస్తున్నారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. వైకాపా ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు దాదాపు 106 కేసులు వేశారని లోకేశ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. ఏళ్ల తరబడి టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కలలు సాకారం అయ్యాయని మంత్రి లోకేశ్ చెప్పారు.

## అలాంటి వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలి: డిప్యూటీ సీఎం పవన్

మొదటిపేజీ తరువాయి

ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశా నిర్దేశం చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన గాలి, నీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

# లంబాడీలు గిరిజనులే వలస వాదులు కారు ఇది చరిత్ర సాక్ష్యంగా స్పష్టం

## :గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బబురామ్ నాయక్

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 22 నల్గొండ జిల్లా. దేవరకొండ**

గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బబురామ్ నాయక్ మాట్లాడుతూ లంబాడీలు గిరిజనులే, వలసవాదులు కారని చరిత్ర సాక్ష్యంగా స్పష్టం చేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది రాజకీయ వర్గాలు, సోషల్ మీడియా వేదికలపై లంబాడీలు వలసవాదులని, గిరిజనుల కాదని ప్రచారం చేస్తూ గిరిజన సమాజంలో విభజన సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది చరిత్రను వక్రీకరించే, గిరిజనుల మధ్య వైరం పెంచే, రాజ్యాంగ విలువలను దెబ్బతీసే దుష్ప్రచారం. చరిత్ర చెబుతోంది. గోర్ బంజారాలు పృథ్వీరాజ్ చౌహాన్ సైన్యంలో యోధులుగా పోరాడిన ధీరులు. మొఘల్ దాడుల అనంతరం అడవుల్లో తండా జీవన విధానం కొనసాగించి, రవాణా, వ్యాపారం ప్రధానాధారంగా జీవించారు. బ్రిటీష్ పాలనలో రైలు మార్గాలు, జాతీయ రహదారులు నిర్మించడంతో బంజారాల జీవనోపాధి పూర్తిగా ధ్వంసమైంది. 1857 స్వాతంత్ర్య సమరంలో బ్రిటీష్ సంపద తరలింపును అడ్డుకోవడంలో బంజారాలు కీలక పాత్ర పోషించాయి. దానికి ప్రతీకారంగా బ్రిటీష్ ప్రభుత్వం క్రిమినల్ ట్రైబల్



యాక్ట్ 1871 కింద వారిని నేరస్తులుగా ప్రకటించింది. అయినప్పటికీ అధికారిక రికార్డుల్లో వారిని గిరిజన తెగలుగా గుర్తించింది. హైదరాబాద్ సంస్థానంలో, మద్రాసు ప్రెసిడెన్సీలో లంబాడీలు/సుగాలీలు ఎస్టీ జాబితాలో చేర్చబడ్డారు. 1976లో పార్లమెంట్ ఆమోదించిన ఏరియా రిస్ట్రిక్షన్ రిమూవల్ బిల్లు ద్వారా తెలంగాణ లంబాడీలకు తిరిగి ఎస్టీ హోదా పునరుద్ధరించబడింది. ఇది కొత్త హక్కు కాదు.చారిత్రక న్యాయం సాధన మాత్రమే. రాజ్యాంగం స్పష్టంగా చెబుతోంది .ఆర్టికల్ 14 ప్రతి పౌరుడికి సమాన హక్కు ఇస్తుంది. ఆర్టికల్ 46 బలహీన వర్గాలను రక్షించి, అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంచుతుంది. అలాంటి సందర్భంలో లంబాడీలను వలసవాదులుగా చూపించే వ్యాఖ్యలు, ప్రచారాలు రాజ్యాంగ విరుద్ధం. గిరిజన సమాజ ఐక్యతను కాపాడడానికి డిమాండ్లు: లంబాడీలపై వలసవాదుల ముద్ర వేసే వ్యాఖ్యలపై ప్రభుత్వం అధికారిక ఖండన ప్రకటన చేయాలి. గిరిజన వర్గాల మధ్య చిచ్చు పెట్టే సోషల్ మీడియా పోస్టులు, రాజకీయ ప్రసంగాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. గిరిజన చరిత్ర, తండా సంస్కృతి, గిరిజన హోదాను విద్యా పాఠ్యాంశాలలో చేర్చి విద్యార్థులకు అవగాహన కల్పించాలి. గిరిజన సంక్షేమ నిధుల వినియోగంపై స్వతంత్ర ఆడిట్ జరిపి నివేదికను ప్రజలకు అందుబాటులో పెట్టాలి. గిరిజన ఐక్యతను కాపాడే అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహించాలి. "లంబాడీలు గిరిజనులే, వలసవాదులు కారని చరిత్ర చెబుతోంది. దేశంలోని చివరి గిరిజనుడు అభివృద్ధి చెందే వరకు పోరాటం కొనసాగుతుంది. ఆయన అన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ( సెప్టెంబర్ 22) వేములవాడ**



కథలాపూర్ మండలం భూషణ్ రావుపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బెజ్జంకి కరుణాకర్ తల్లి భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు మామిడిపల్లి రవి, కిరణ్ రావు, భూమారెడ్డి, బాలు, జలంధర్, రమేష్ గౌడ్, సంతోష్ రెడ్డి,మహేందర్ రెడ్డి, సాగర్ రావు, మహేందర్, నర్సయ్య, గంగాధర్, రామాంజనేయులు, ముజీబ్, ప్రశాంత్, రాజేష్, సత్తార్ తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**జన సముద్రం న్యూస్ ( సెప్టెంబర్ 22)**



మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన నూతిపల్లి శంకరయ్య గుండెపోటుతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, అలాగే తీపిరెడ్డి నారాయణరెడ్డికి ఇటీవల ప్రమాదవశాత్తు పిడుగు పడి గాయాలు కాగా వారిని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు క్యాతం సత్తి రెడ్డి, గ్రామ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, మిట్టపల్లి రమేష్ రెడ్డి, అహ్మద్, చిన్న భూమయ్య, నరేందర్, భూమయ్య, గంగాధర్, అశోక్ రాజ్, తిరుపతి, మల్లయ్య, తీపిరెడ్డి రాజలింగం, రమేష్ గౌడ్, నరేష్, ఎండి మాజిద్, మండల సీనియర్ నాయకులు మకిలి దాసు, సురేశ్, రవీందర్ రావు, లక్ష్మీరాజం, నారాయణ గౌడ్, అజీమ్, జలపాతి తదితరులు ఉన్నారు.

# మధిర రేణుక చౌదరి గారి క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**జన సముద్రం న్యూస్ మధిర :**

మాజీ కేంద్ర మంత్రివర్యులు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ముఖ్య అనుచరుడు జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో 92000/- రూపాయల 2 చెక్కులు పంపిణీ మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి గారి సహకారంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు గారు సిఫారసు తో చెక్కుల మంజూరు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి



ఆనందరావు%డ% మిత్ర బృందం. ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోందని జవ్వాజి ఆనందరావు అన్నారు. రేణుక చౌదరి గారి క్యాంప్ కార్యాలయంలో రూ. 92,000 విలువైన 2 చెక్కులను లబ్ధిదారులకు 1) పెరుమాల లక్ష్మి-రూ 60,000/- 2) నందిగాం నాగేష్-రూ 32,000/- ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, మాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్, బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరి పై అసభ్య పదజాలంతో దూషించి, అవమాన పరిచిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

- **టౌన్ పోలీస్ స్టేషన్లో 166 సెక్షన్ల కింద కేసు నమోదు**




**జన సముద్రం న్యూస్ మధిర**

మధిర లో ఆర్ వి కాంప్లెక్స్ వద్ద జరిగిన వివాదంలో మాటూరు గ్రామానికి చెందిన మోదుగు కిరణ్, కొత్త పవన్ అనే ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి.. విధి నిర్వహణలో ఉన్న ప్రజాదర్బార్ మధిర నియోజకవర్గ ఇంచార్జి కటికల శ్యాంబాబు, విలేఖరి పై అసభ్య పదజాలంతో దూషించి తన వృత్తిని అవమానపరిచిన ఇద్దరు వ్యక్తుల పై మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో 166 సెక్షన్ల కింద కేసు నమోదు.. చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం పై ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురళి ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు బాలస్వామి చేకూరి వినోద్, కోశాధికారి పల్లపోతుల ప్రసాద్ మాట్లాడుతూ మీడియా పై మీడియాలో పనిచేస్తున్న విలేకరులపై అవమానపరిచిన దాడి, చేసిన సహించేది లేదని, వారు తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సఖి అవగాహనా కార్యక్రమము లో చింతలపల్లి గ్రామస్తులు.

- **మహిళ శిశు సంక్షేమ శాఖ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో.**

**జనసముద్రం న్యూస్ 22 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలం చింతపల్లి గ్రామస్థులు హన్మకొండ,వివో కమ్యూనిటీ హాల్ లో జరిగిన మహిళ శిశు సంక్షేమ శాఖ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం. సఖి సెంటర్ ప్రతినిధులు మాట్లాడుతూ సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు



అందించిన సేవలను తెలియజేయుటకు సఖి సెంటర్ ప్రతినిధులు అనూష ,కరుణ,పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించిన సేవలను వివరించడం జరిగింది. ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ కౌన్సిలింగ్ సహాయం వైద్య సహాయం పోలీస్ సహాయం తాత్కాలిక వసతి న్యాయ సహాయం ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తామని సమస్య ఉన్నప్పుడు 181 మహిళ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పడం జరిగింది ఈ సదస్సులో వి వో ఏ ఏమీమా ఎస్ హెచ్ జి గ్రూప్ లీడర్స్ మెంబర్స్ లు పాల్గొన్నడం జరిగింది.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగను తిమ్మాపూర్ ఆదర్శ యూత్ మహిళలు ఘనంగా నిర్వహించారు

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ (సెప్టెంబర్ 21)ఎల్లారెడ్డిపేట .**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ఎంగిలి పూల బతుక్కమ్మ ను తిరోక్క పూలతో అలంకరించి ఆడపడుచులంతా కలిసి అందరూ మొదటి బతుకమ్మ సంబరాలు ఘనంగా బతుకమ్మను అలంకరించుకొని ఆట పాటలతో ఘనంగా నిర్వహించారు దీంట్లో భాగంగా యూత్ మహిళా సభ్యులు. కొండా ఉష,బుర్ర విజయ, పల్లె జ్యోతి, పల్లె పద్మా,అక్కాపురం రేణుక, కొండా నిరోషా, ఆబ్బెని రాధా పలువురు పలుకొన్నారు

# పెన్షన్ పెంచాలంటూ గ్రామపంచాయతీని ముట్టడించిన వికలాంగులు





**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో గ్రామపంచాయతీలో ఈరోజు ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు గీత కార్మికులు సమస్తా పెన్షన్దారులు అందరు బీడీ కార్మికులు పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ధర్నా నిర్వహించడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం సమస్త పెన్షన్ దారులకు వికలాంగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి అని డిమాండ్ చేస్తూ కొత్తగా అప్లై చేసుకున్న వారికి నాలుగు వేలు వచ్చేవారు కూడా 4000 ఇస్తానని మరి వికలాంగులకు 6000 ఇస్తానని మాట తప్పినందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది గ్రామ పంచాయతీ కార్యదర్శి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం ఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ శోభ రాణి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అందే సామ్యూల్ మాదిగ విహెచ్పిఎస్ నాయకురాలు అంజలి నాగరాజు అంజవ్వ ఎల్లవ్వ సునంద రేణుక నరసయ్య బాలయ్య సమస్త పెన్షన్ దారులు పాల్గొన్నారు మీ ఖానాపురంలక్ష్మణ్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మరియు ఈ కార్యక్రమంలో 150 మంది పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 22**



మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సొంత సోదరుడు కూన గంగాధర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను సోమవారం రోజు నివాసంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా..టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,శంకర్, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అంబరామలింగేశ్వర స్వామికి పట్టు వస్త్రములు అందజేసిన గునుగంటి మధుసూదన్ రావు

**వెల్దండ,సెప్టెంబర్,23(జనసముద్రం న్యూస్)**



వెల్దండ మండల పరిధిలోని గుండాల శ్రీఅంబారామలింగేశ్వర స్వామి దేవాలయంలో గునుగంటి మధుసూదన్ రావు దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి 30పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అమ్మవారి సేవలో పాల్గొంటూ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని అన్నారు,ఈ కార్యక్రమంలో అల్వాల్ రెడ్డి, కోటి ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ నరహరి శర్మ సురేష్ శర్మఆలయ సిబ్బంది కిషన్ పాల్గొన్నారు

# అటవీ శాఖ అధికారులు దౌర్జన్యాలను ఆపాలి : సామాజిక కార్యకర్త కర్నె రవి.

**మణుగూరు, జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 22.**

మణుగూరు మండలం, పగిదేరు గ్రామపంచాయతీ అటవీ ప్రాంతంలో జీవిస్తున్న ఆదివాసీలపై అటవీశాఖ అధికా రులు ఇటీవలే దౌర్జన్యాలు చేయడాన్ని ఖండిస్తున్నామని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి తెలిపారు. ఆదివాసి బిడ్డలపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలను ఆపాలని కోరుతూ సోమవారం ఆయన ఐటీడీఏ కార్యాలయంలో పిఓ కు ఫిర్యాదు చేశారు. ఆదివాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, అన్యాయాలను ఆయనకు వివరించారు. అనంతరం రవి మాట్లాడుతూ అమాయక ఆదివాసి బిడ్డలపై అటవీశాఖ అధికారుల దౌర్జన్యా లు రోజురోజుకు పెరుగుతున్నాయని, గిరిజన కుటుంబాలు



విప్పలగుంపు గ్రామంలో సాగుచేసుకుంటున్న పోడు భూములను అటవీశాఖ అధికారులు దౌర్జన్యంగా లాక్కుని కుట్రలు చేస్తున్నారని, ప్రభుత్వం పరోక్షంగా కుట్రపూరితంగా దాడులు చేయిస్తోందని ఆరోపించారు. ఫారెస్ట్ అధికారులు పత్తి చేనులో అక్రమంగా జొరబడి పత్తి మొక్కలు పీకేసినారని, జెసిబి లతో ట్రెంచ్ కొట్టారని, దీంతో పత్తి పంట పై ఆధారపడి జీవిస్తున్న గిరిజన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిం దని, పోలీసులు, రెవిన్యూ అధికా రులు ఫారెస్ట్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుచేసి, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని 5వ షెడ్యూల్ 1/70 యాక్ట్‌ను కాల రాసేలా ఫారెస్ట్ అధికారులు వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు. దశాబ్దాలుగా కాగితా ల్లోనే ఆదివాసీల హక్కులు, సంక్షేమ ఫలాలు మగ్గుతున్నాయని, వారికి నిజమైన సంక్షేమం అందేదెన్నడు అని ప్రశ్నించారు. కరకగూడెం మండలం లోని అంగారు గూడెం గ్రామానికి కరెంట్ లైన్, రోడ్డు మంజూరైన వాటిని ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని, ఈ విషయంపై త్వరలో నే మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రభుత్వం స్పందించి గిరిజన కుటుంబాలకు న్యా యం చేసి వారి భవిష్యత్తును రక్షించాలని, లేనిచో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# కష్టపడి కాదు ఇష్టపడి చదవండి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 22**



మహబూబాబాద్ పట్టణ పరిధిలో విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని అప్పుడే ఆ చదువుల సారం ఎల్లకాలం గుర్తుంటుంది అని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాది వై సి మల్లారెడ్డి అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర వసతి గృహంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణతో మెలుగుతూ చదువుకోవాలని ఇతర వ్యాపకాలపై దృష్టి పెట్టరాదని సూచించారు. విద్య ఉంటేనే సమాజంలో విలువ ఉంటుందని అన్నారు. భారత రాజ్యాంగము ప్రాథమిక హక్కులు విధులు న్యాయ సేవాధికార సంస్థ చట్టము ఉచిత న్యాయ సహాయము తదితరాలను గురించి న్యాయవాది వివరించారు. అనంతరం న్యాయ సేవాధికార సంస్థ బాల కార్మిక వ్యవస్థ పై రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో బాలుల వసతి గృహ సూపరింటెండెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య లక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనం

**వెల్దండ, సెప్టెంబర్, 23(జనసముద్రం న్యూస్)**

మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ధాన్యలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పు అంజనేయులు, జ్యోతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళల చేత కుంకుమార్చన గావించారు అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆనంద్ కుమార్ ఉప్పు అంజనేయులు, జ్యోతి. లను నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బి కుమాండ్ల శ్రీనివాస్ దంపతులను సర్పంచ్ భూపతిరెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు ఆర్యవైశ్య సంఘం నాయకులు పూరి వజ్ర లింగం, మిర్యాల రాజయ్య, పూరి రమేష్, జూలూరి సత్యనారాయణ. జూలూరి కుమార స్వామి పూరి ఎర్ర వజ్ర లింగం. జూలూరి ఈశ్వరయ్య ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి పోలాది సంతోష్,, కోశాధికారి పూరి అనిల్, జూలూరి బాలస్వామి, పూరి శివ, పసుపుల రాఘువేందర్, ఆలంపల్లి కృష్ణ, బాదం జగదీశ్వర్, కిరణ్, శ్రీకాంత్, తోపాటు ఆర్యవైశ్య మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టి.ఆర్.ఆర్. జనరల్ హాస్పిటల్ ఆరోగ్య సంరక్షణలో నైపుణ్యం వైద్య సేవలు

**జన సముద్రం న్యూస్. సెప్టెంబర్ 23 .సంగారెడ్డి జిల్లా. క్రైమ్ రిపోర్టర్ ఖాజపషా**




టి. ఆర్. ఆర్. జనరల్ హాస్పిటల్ గురించి వివరాలు మా హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సౌకర్యాలు కేవలం పట్టణ ప్రాంత ప్రజలకే పరిమితం కాకుండా నిరుపేదలైన అందరికీ చిన్న పెద్ద వాళ్ళందరికీ గ్రామీణ ప్రజలకు కూడా ఆధునిక వైద్య సౌకర్యాలు అందించాలనే సేవాదుకృదంతో. టి.ఆర్. ఆర్.జనరల్ హాస్పిటల్స్ స్థాపించడం జరిగింది 700 పడకలతో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్. ల్యాబోట్రటరీ. ఐసీయూ లతో 24 గంటలు సౌకర్యం కలదు బ్లడ్ బ్యాంక్. అంబులెన్స్ సౌకర్యాలు కలవు. జనరల్ మెడిసిన్ సర్జరీ. ప్రసూతి %ఁ% గైనకాలజిస్ట్. ఆర్థోపెటిక్. కంటి. పిల్లల వైద్యం. చర్మ వైద్యం. చెవి. ముక్కు. గొంతు. వైద్యం మానసిక. వైద్యం. శ్వాస కోస. ఫిజియోథెరపీ. వైద్య సేవలు మరియు. అనుభవజ్ఞులు డాక్టర్ల బృందం మా. టి ఆర్. ఆర్. హాస్పిటల్ నందు కలదు. పటాన్చెరువు గ్రామం ఐనోల్ పరిసర ప్రాంతాలు. మరియు పరిగి ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహణ ద్వారా అనేకమంది కి ఆరోగ్య సేవలు. ఉచిత మందులు పంపిణీ కంటి శాస్త్ర చికిత్సలు. హేర్నియ. పైల్స్ చికిత్సలు. ఉచితంగా నిర్వహించి. చికిత్స పొందే రోగులకు ఉచిత భోజనం. మరియు. రవాణా సౌకర్యం. కల్పించడం ద్వారా తమ సేవా దూకృదాంతో ముందుకు సాగుతుంది సంప్రదించాల్సిన నెంబర్ రఘు. 9494679448.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రెస్ క్లబ్ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, వినోద్

**జన సముద్రం న్యూస్ మధిర**

మధిర: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తావని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి చేకూరి వినోద్ అన్నారు. సోమవారం స్థానిక అభిరామ్ టవర్స్ లో ప్రధాన ప్రెస్ క్లబ్ సమావేశం గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాలస్వామి, వినోద్ మాట్లాడుతూ మధిర ప్రాంతంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అండగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం





సబ్సిడీతో ఉచిత విద్య అందించేందుకు సంబంధిత యాజమాన్యాలతో మాట్లాడటం జరిగిందన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు మధిర ప్రాంతంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో ఉచిత వైద్యాన్ని అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై బెదిరింపులకి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. నకిలీ విలేకరులు ప్రెస్ పేరుతో అధికారులను, వ్యాపారులను బెదిరిస్తే తమ దృష్టికి తీసుకొస్తే తక్షణం అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. త్వరలోనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కుని కలిసి వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల గురించి వివరించడం జరుగుతుందని వారు తెలిపారు. అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురళి, పల్ల పోతు ప్రసాదరావు, కృష్ణ ప్రసాద్, వి. రాము, కోన నరసింహారావు, తలారి రమేష్, చల్లా శ్రీనివాసరెడ్డి, కె. కిషోర్, దుబ్బాసి రాజేష్, శ్యామ్ బాబు, కోన వెంకట్, గద్దల కళ్యాణ్, కందుకూరి నరేష్, వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టి జి ఎస్ ఆర్టిసి సేవలను సద్వినియోగం చేసుకోండి : రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ.శ్రీధర్

**22 సెప్టెంబర్ జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్**



సికింద్రాబాద్ నుండి నానక్ రామ్ గూడ కు నూతన సర్వీసు 47 వై/ఎన్ ప్రారంభించడం జరిగిందని, సదరు సర్వీస్ లు సికింద్రాబాద్ మీదుగా ప్యాట్నీ ,పారడైజ్ , పోలీస్ లైన్, బేగంపేట్, శ్యామ్ లాల్, లాల్ బంగ్లా , అమీర్ పేట్, యూసుఫ్ ఏ గూడా బస్తీ , యూసుఫ్ గుడా చెక్ పోస్ట్, కృష్ణానగర్, వెంకటగిరి , జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, జర్నలిస్ట్ కాలనీ ,అపోలో హాస్పిటల్ , ఫిలింనగర్ ,షేక్ పేట్ నాలా ,దర్గా , హుడా కాలనీ, మణికొండ, మణికొండ మఆంధ్రాబ్యాంక్, పుప్పాలగూడ, నార్సింగి, మంచిరేవుల క్రాస్ రోడ్, రాజపుష్ప, మై హోమ్ అవతార్ వాసవి బిల్డర్స్, మీదుగా నానక్ రామ్ గూడ వరకు కొత్తగా 10 సర్వీసులు 10 ట్రిప్పులు 47 వై /ఎన్ సికింద్రాబాద్ నుండి నానక్ రామ్ గూడ వరకు వేయడం జరిగినది అని కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ. శ్రీధర్ కోరడం జరిగినది. ఏవైనా సందేహాలు ఉంటే కింద తెలిపిన ఫోన్ నెంబర్ ను సంప్రదించవలసినదిగా కోరారు. 9959226147

# సోషల్ మీడియాలోయాక్టివ్ గా జానీ ని పూల మాలతో ఘనంగా సన్మానించడం

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**





భువనగిరి పట్టణంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న జానీ వారిని పూలదండ శాలువతో ఘనంగా సన్మానించారు యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమము సన్మాన కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ ప్రమోద్ కుమార్ పొత్నక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం సోషల్ మీడియా యూనివర్సిటీ ని స్థాపించి విష ప్రచారాన్ని చేస్తుంటే తిప్పి జానీ గారు క్రియాశీలంగా పనిచేస్తున్నందుకు వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది. ఇట్టి సన్మాన కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ ప్రమోద్ కుమార్ గారు అధికారం కోల్పోయినటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి తోయని స్థితిలో ఉన్నటువంటి పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఓర్వలేక విష ప్రచారానికి పూనుకున్నది కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ సోషల్ మీడియాలో భాగస్వాములై వారు చేస్తున్నటువంటి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం రెండు వందల యూనిట్ల కరెంటు ని పది లక్షల ఆరోగ్య భీమాని రైతు రుణమాఫీని పది సంవత్సరాల పరిపాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని పరిస్థితిలో ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు రేషన్ కార్డు అందజేయడంలో ముందున్నది కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో ఒక్క ఇల్లు కూడా కట్టేయలేని పరిస్థితిలో ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లుతో నిర్మాణం జరుగుతుంటే కళ్ళుండి మూసుకొని విష ప్రచారాన్ని తిప్పికొట్టుడులో కాంగ్రెస్ కార్యకర్తలు దీటుగా ఎదుర్కోవాలి ముఖ్యంగా బోనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువేయటలో కృషి చేస్తున్న సందర్భంలో నిరంతర అభివృద్ధి కోసం ఆలోచిస్తూ రోజుకు నియోజకవర్గానికి 18 గంటల సమయాన్ని వెచ్చిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి పథంలో కృషి చేస్తున్నటువంటి ఎమ్మెల్యే పై మాట్లాడే అర్హత లేనటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన భ్రమలో వారు ఏమి మాట్లాడలేని నిశ్చయ స్థితిలో అబద్దాల ప్రచారాన్ని సోషల్ మీడియా ద్వారా ఎన్నుకున్నారు కావున ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం సోషల్ మీడియా గా అబద్ధాల ప్రచారాన్ని ఎండగట్టాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ ఆర్గనైజర్ పిట్టల బాలరాజ్ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ ధర్మశాల కమిటీ చైర్మన్ మంచు కంటి కృష్ణమూర్తి మండల్ బ్లాక్ ఇన్చార్జి సేవాలాల్ బత్తిని జితేందర్ గౌడ్ టౌన్ సేవా అధ్యక్షులు ధకూరి ప్రకాష్ మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి శోభాయాత్రలో పాల్గొన్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండల కేంద్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లయన్స్ యూత్ నవదుర్గ ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గ మాత అమ్మవారి శోభాయాత్ర ( ఆగమనం ) లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ వీప్ కొబ్బరికాయ కొట్టి అమ్మవారి శోభాయాత్రను ప్రారంభించారు అనంతరం చావా డోలక్ బృందం కళాకారులతో కలిసి సరదాగా డోలు వాయించారు అమ్మవారి దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రభుత్వ వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ పెద్ద ఎత్తున భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధి కృషి మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22**



గ్రామ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానని మిదెంగుడ మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య అన్నారు సోమవారం మిదెంగుడ గ్రామపంచాయతీలో రెండు కొత్త బోరు మోటర్లను వేయించి నీటి సమస్యను పరిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించడానికి తన వంతు కృషి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు , ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుదర్శన్ పాపిరెడ్డి పంచాయతీ సెక్రెటరీ శోభా రెడ్డి జెట్టి శీను ప్రభాకర్ సాయి కృష్ణారెడ్డి ఇతర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యర్థ పదార్థాల రీసైక్లి మొబైల్ వాహనం ప్రారంభం

**జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 22: ( కోహెడ ప్రసాదరావు)**

పర్యావరణ సుస్థిరత లో భాగంగా వాడి పడవేసిన పలు రకాల వస్తువులను రెసైక్లింగ్ ద్వారా తిరిగే వాడుకొనేందుకుగాను రూపొందించిన వాహనాన్ని సోమవారం రాష్ట్ర రవాణా శాఖ, బలహీనవర్గాల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లో ప్రారంభించారు. టీ వర్క్ హైదరాబాద్ లో స్విచ్ ఇకో సస్టైనిబిలిటీ ఆన్ వీల్స్ (బిల్ట్ ఇన్ తెలంగాణ ఫర్ ది వరల్డ్) హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ మొబైల్ వెహికిల్ ను 67 లక్షల రూపాయల తో 18 స్టార్టప్ కంపెనీలు రూపొందించారని అన్నారు. ఈ మొబైల్ వాహనం ద్వారా పేపర్లు, పాలిథిన్ కవర్లు , ప్లాస్టిక్ వ్యర్థాలు ,ఈ వెస్టేజెస్,మెటల్ వ్యర్థాలు , తాగిపడేసిన సిగరెట్ ముక్కలు ,శానిటరీ ప్యాడ్స్, టేక్స్ టైల్ వ్యర్థాలు ,కంపోస్టేబుల్ వ్యర్థాలను తీసుకొని వేరెవరు యంత్రాల ద్వారా రీసైక్లింగ్ జరుపుకుని తిరిగి వాడుకోవడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. దీర్ఘకాలిక శ్రేయస్సు ప్రజల ఆరోగ్యం కై పర్యావరణ కాపాడుకోవడానికి వనరులను పరిరక్షించడం అలాగే వ్యర్థాలను ఉద్గారాలను తగ్గించడం తద్వారా జీవవైవిధ్యాన్ని కాపాడడానికి గాను ఇలాంటి చర్యలు ఉపకరిస్తాయని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. సిద్దిపేట డీఆర్డీవో జయదేవ్ ,స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ సురేష్ బాబు, సస్టైనిబిలిటీ ఆన్ వీల్ రూపకర్త అక్షయ్, టి వర్క్ ప్రతినిధులు ప్రవీణ్ కుమార్ , రాజేష్



,జిల్లా మహిళా సమైక్య సంఘం అధ్యక్షురాలు రేణుక ఇతర ముఖ్య నేతలు, ఇతర అధికారులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ,సస్టైనిబిలిటీ ఆన్ వీల్ కార్యక్రమం అప్పటి జిల్లా కలెక్టర్ ఇప్పుడు మేడ్చల్ కలెక్టర్ గా ఉన్న మను చౌదరిఆలోచన లో నుంచి వచ్చిందని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి దానిని రీసైక్లింగ్ చేయాల్సిన అవసరముందని ఆయన అన్నారు. హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ వెహికిల్ ద్వారా ప్లాస్టిక్ , పాలిథిన్, ఈ వెస్టేజెస్, శానిటరీ ప్యాడ్స్ తదితర వ్యర్థాలను తిరిగి వాడుకునేలా రీసైక్లింగ్ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మొదటి సారి మా హుస్నాబాద్ మున్సిపాలిటీ లో ప్రారంభించుకుంటున్నామని పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చి దిద్దాలని,ప్లాస్టిక్ వాడడం వల్ల క్యాన్సర్ ,గర్భ సంబధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. హుస్నాబాద్ లో ప్లాస్టిక్ వాడకుండా 284 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని చెప్పారు. 13 రకాల వస్తువులు 500,400,300 కిట్స్ అందించి నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో ఎక్కడ ఫంక్షన్ ఉన్న ప్లాస్టిక్ వాడకుండా స్టీల్ వాడేలా చర్యలు తీసుకుంటున్నా మనీ దీనిని స్టీల్ బ్యాంక్ ను గవర్నర్ ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో ఉన్న 300 టీ స్టాల్ లకు స్టీల్ గ్లాస్ లు పంపిణీ చేశామని చెప్పారు. 18 స్టార్టప్ లు సస్టైనిబిలిటీ ఆన్ వీల్ ను తయారు చేశారని వారిని అభినందిస్తున్నట్లు మంత్రి పొన్నం న్నెం ప్రభాకర్ అన్నారు. రెండు రోజుల్లో ముఖ్యమంత్రి వద్దకు మిమ్మల్ని తీసుకుపోయి ఇది ప్రారంభిస్తామని,ప్రభుత్వం ఎన్ని చేసిన ప్రజల సహకారం కావాలని ఆయన ఆకాంక్షించారు. పర్యావరణాన్ని కాపాడడానికి పెద్ద ఎత్తున మొక్కల పెంపకం జరగాలని వివరించారు.. ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి అందరూ కలసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. వర్షాలు పడినప్పుడు ప్రతి చుక్క కాపాడుకునేలా వాటర్ హార్వేస్టింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బిల్డర్స్ నిర్మాణాలు జరిగేటప్పుడు కచ్చితంగా వాటర్ హార్వేస్టింగ్ పాయింట్ నిర్మించాలని మంత్రి ప్రభాకర్ కోరారు547 ఎం ఎల్ డి వాటర్ ప్రభుత్వం అందిస్తుందని,గోదావరి ,కృష్ణ , సింగూరు,మంజీరా నుండి నీరు చేకూరుతుందన్నారు. వేసవికాలం లో ఇబ్బందులు వస్తున్నాయి గ్రౌండ్ వాటర్ కాపాడుకోవాలని అన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22**

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తన నివాసంలో టీయూడబ్ల్యూజేఎఫ్ మూడవ మహాసభ





వాల్ పోస్టర్ ను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం చేవెళ్ల డివిజన్ జర్నలిస్టులకు ప్రమాద బీమాకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో జర్నలిస్టుల ది కీలక పాత్ర అన్నారు. వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొనారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ లక్ష్మీ నరసింహారావు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22 రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం**





చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామశాఖ అధ్యక్షులు దారం రాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య సింగిల్ విండో ఛైర్మన్ కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, గ్రామ నాయకులు గసిగంటి కిషన్, శంకర్, పరశురాములు, సీనియర్ నాయకులు డప్పుల అశోక్, చిలుక పెంటయ్య, రమేష్ గౌడ్, మల్లిక్, ఏనుగుల శ్రీనివాస్, ఈర్లపల్లి రాజు, రమేష్ రావు, దుమ్ము అంజయ్య, ఇస్మాయిల్, గంగాధర్, కమలాకర్ తదితరులు ఉన్నారు.

# శ్రీ దుర్గా దేవి అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.22) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ లో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మందిరంలో గత 15 సంవత్సరాల నుండి ఏర్పాటు చేస్తున్న శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ ప్రజలకు ముందుగా శ్రీ దుర్గ దేవి నవరాత్రి శు భాకాంక్షలు తెలుపుతూ నవరాత్రి అనేది దుర్గాదేవి ఆరాధనకు అంకితం చేయబడిన హిందూ పండుగ.ఇది తొమ్మిది రాత్రులు (నవ



అంటే తొమ్మిది,మరియు రాత్రి అంటే సంస్కృతంలో రాత్రి) మరియు అశ్విని మాసంలో (సాధారణంగా సెప్టెంబర్ లేదా అక్టోబర్) జరుపుకుంటారు.సంవత్సరంలో రెండు ప్రధాన నవరాత్రి వేడుకలు ఉంటాయి.చైత్ర నవరాత్రి మరియు శరద్ నవరాత్రి.ఈ పండుగలో ఉపవాసం,ప్రార్థన మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ రెండింటిలో అత్యంత విస్తృతంగా జరుపుకునేది దేవి నవరాత్రులు,దీనిని తరచుగా శరద్ నవరాత్రి అని పిలుస్తారు.ఈ పండుగ సందర్భంగా ,తొమ్మిది రోజులలో ప్రతి రోజు దుర్గాదేవి యొక్క వివిధ రూపాలను పూజిస్తారు.పదవ రోజును దసరా లేదా విజయ దశమిగా జరుపుకుంటారు.ఇది చెడుపై మంచి విజయానికి ప్రతీక అని తెలిపారు.అనంతరం మరొకసారి మున్సిపల్ పట్టణ మరియు విలీనం అయిన గ్రామాల ప్రజలకు దేవి నవరాత్రుల శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,సారా మురళి గౌడ్, స్వాములు సురేష్, విజయ్, నరేష్, రాం బాబు, రమేష్, అనిల్, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ప్రతిష్టాపన విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు గారికి ఘనంగా సన్మానం....

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణంలోని ంశ్రీ కనకదుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈరోజు అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మాజీ బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ పాశం రవీంద్రనాథ్ గూడూరు నారాయణ రెడ్డి మాయా దశరథ జగన్మోహన్ రెడ్డి షవర్ కార్డ్ దుర్గామాత నిర్వాహకులు రత్నాపురం శ్రీశైలం కామెడీ భరత్ రెడ్డి కార్తీక్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# సూరారం గ్రామ శివారులో జూదగాళ్లు ఏడుగురు అరెస్ట్.

- **అరెస్ట్ చేసిన ఎల్కతుర్తి ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్.**

**జనసముద్రం న్యూస్ 22 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**





ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామ శివారులో పత్తి ఆట (3 కార్డులు)లో నిమగ్నమైన ఏడుగురిని ఎల్కతుర్తి పోలీసులు పట్టుకున్నారు. నిన్న రాత్రి 7.30 గంటల ప్రాంతంలో విశ్వసనీయ సమాచారం అందిన వెంటనే ఎస్ఐ సిబ్బందితో కలిసి దాడి చేయగా, ఏ-1 నుంచి ఏ-7 వరకు మొత్తం ఏడుగురు అందులో వేముల రాజు తండ్రి సారయ్య (36), వేముల సురేష్ తండ్రి రవీందర్ (29), ఎలగొండ సతీష్ తండ్రి రాజేందర్(32),చిదురాల ఉపేందర్ తండ్రి మార్కండేయ (35), మట్టపల్లి మధుకర్ రావు తండ్రి కమలాకర్ రావు (37), వేముల సదాశివ్ తండ్రి రాములు (56), వేముల శివకుమార్ తండ్రి సంపత్ (35),వ్యక్తులు 3 పత్తి కార్డులు ఆడుతూ డబ్బు పందెం కాస్తున్నారని గుర్తించారు.పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని, రూ.4,200 నగదు, మూడు బైకులు, 53 ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై నిందితులపై టీఎస్ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(1) ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఏ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# నాలా పనులు పూర్తి చేయండి లేదంటే మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తాం

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 23**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పూర్తి చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాడు అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో నాలాను పరిశీలించారు. నాలా పక్కనే ఉన్న ఇల్లు కూలిపోవడంతో దానిని కూడా పరిశీలించారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, నాలాల పక్కన ఉన్న ప్రజల సమస్యలను అధికారులు పట్టించుకోవాలని సూచించారు. రిటైనింగ్ వాల్



నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినా అధికారులు పనులను మాత్రం మూడేళ్లయిన పూర్తి చేయకపోవడంపై మండిపడ్డారు. నాలాను కబ్జా చేస్తున్న అధికారులు చూస్తూ ఊరుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు వెంటనే ఖబ్జాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నిధులున్నా పనులు చేయకపోగా నాలా స్థలాలు ఖబ్జా అవుతుంటే కూడా పట్టించుకోకపోవడం ఏమిటని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జోనల్ కమీషనర్ కలిసిన ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు నాలా నిర్మాణ పనులను పూర్తి చేయకపోతే వచ్చే నెల 10 న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఎం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు అన్నారు. జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం హయాంలో పనులను, నిధులను మంజూరు చేసినా ఇంతవరకు పనులను పూర్తి చేయడం లేదని తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అల్లాపూర్ డివిజన్, బాలాజీనగర్ డివిజన్, బాలనగర్, ఫతే నగర్ డివిజన్లలో నాలా రిటైనింగ్ వాల్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం విడాలని అన్నారు. పలువురు కాలనీ వాసులతో ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్ తో చర్చించారు.

# సిరిపురం గ్రామంలో బొడ్రాయి సెంటర్ ఏరియా వద్ద అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:22**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని సిరిపురం గ్రామంలో బొడ్రాయి సెంటర్ ప్రక్కన అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ దేవి ఉత్సవాలలో కార్యక్రమాలలో భాగంగా ప్రతి రోజు అమ్మవారి పదకుండు రోజులు పదకుండు రూపాలు అమ్మవారి అలంకారాలు ఏర్పాటు చేస్తామని అలాగే అమ్మవారి మండపం వద్ద ఉదయం సాయంత్రం కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని అమ్మవారి మండపం ప్రాంగణం ముందు బతుకమ్మ సంబరాలు ఆటపాటలతోటి ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు



అలాగే భవాని మాలలు వేసిన స్వాములు అమ్మవారి కార్యక్రమాల్లో పాల్గొంటూ అమ్మ కృపాకటాక్షాల ను పొందుతున్నారని ఈ సందర్భంగా కమిటీ వారు వారు అన్నారు

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశాలు...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ప్రపంచంలో సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 75 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 50,జిల్లాపంచాయతీ 6 మున్సిపాలిటీ 4,శిశు



సంక్షేమ 3,జిల్లా గ్రామీణ అభివృద్ధి 3,పోలీస్ 2, లీడ్ బ్యాంక్ 2, విద్యుత్, మదర్ డైరీ, ఇరిగేషన్, ఫుడ్ సేఫ్టీ, గ్రంధాలయం శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్ మోహన్ ప్రసాద్, హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు చేరవేసే వారదే, నిజమైన జర్నలిజం

- జన్నారం మండలం కేంద్రం లో జనం ప్రెస్ క్లబ్ ప్రారంభించిన
- ఖానాపూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ భూక్యా జాన్సన్ నాయక్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22**

ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం పొనకల్ పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మితమైన జనం ప్రెస్ క్లబ్ ను ఖానాపూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జరుగుతున్నటువంటి ప్రజా సమస్యలను ప్రజలకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు చెరవేసేవారే నిజమైన జర్నలిజం అని వారు అన్నారుమండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జనం ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్



ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం రిబ్బన్ కటింగ్ చేసి క్లబ్ ను ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులకు జాన్సన్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు.తర్వాత ఆయన మాట్లాడుతూ "జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే వారని,సమాజ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.అలాగే ప్రజా సమస్యలను మీడియా ద్వారా ముందుకు తీసుకువచ్చి ప్రభుత్వానికి తెలియజేసేలా,వాటి పరిష్కారానికి మీవంతు కృషి చేయాలని జర్నలిస్టులను కోరారు.అవినీతికి పాల్పడకుండా మీ యొక్క కృషి మీరు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రావణ్ (జన సముద్రం)ప్రధాన కార్యదర్శి జితేందర్ (జనం పవర్)ఉపాధ్యక్షులు వెంకటేష్ (జనశక్తి),కోశాధికారి మహేష్ (జన సముద్రం ఖానాపూర్ నియోజక వర్గం) ప్రచార కార్యదర్శి



నవీన్ దాసండ్ల(చార్మినార్ ఎక్స్ ప్రెస్) మరియు సంయుక్త కార్యదర్శి జనుగూరు గణేష్(నిజం చెపుతాం) కార్యవర్గ సభ్యులు శరత్, భాగ్యరావు,సురేందర్ జన్నారం మండల మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.22) జనసముద్రం న్యూస్**



భువనగిరి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన భువనగిరి మాజీ జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య వదిన సుబ్బురు లక్ష్మీ మరణ వార్త తెలుసుకొని,వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మరియు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ క్యామ మల్లేష్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు,నాయకులు కొమురెల్లి వెంకటరెడ్డి,సుబ్బు రమేష్,కొండల్ రెడ్డి,భల్ల రవి,సిలివేరు భూములు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన

- ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22**



ఉట్నూర్: సిరికొండ మండలంలోని సాత్మోరి గ్రామానికి చెందిన కుమ్ర దీపక్ ఇటీవల యూజీసీ సెట్ పరీక్ష రాసి అందులో ఉత్తీర్ణత సాధించాడు.అతను అతి సామాన్యమైన రైతు కుటుంబంలో జన్మించాడు.ఇటీవల రాసిన యూజీసీ సెట్ పరీక్షలో సెలెక్ట్ అయ్యాక అసిస్టెంట్ ప్రొఫెసర్, పీహెచ్డీ కు ఎంపిక అయ్యాడు.పేద కుటుంబం కావడంతో ఫీజు కట్టుకోలేని స్థితిలో నెలకొంది.దీంతో కుమ్ర దీపక్ సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ను కలసి తన బాధను చెప్పుకొచ్చారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే కుమ్ర దీపక్ కు తనవంతు సహాయంగా 5వేల రూపాయాల ఆర్థిక చేయూతను అందించారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా నా ఇంటి తలుపులు 24గంటలు తెరిచే ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు.చదువుకు పేదరికం అడ్డు కాదని పట్టుదల కృషితో చదవాలన్నారు.యువత చెడు దూరంగా ఉంటూ జ్ఞానాన్ని పొందడానికి అహర్నిశలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల సెప్టెంబర్ 22 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ధర్మపురి మండలంలోని నాగారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 54 లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైనేజ్ మరియు %జజ% రోడ్లను మంత్రి అధికారులతో, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "నాగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన డ్రైనేజ్, సీసీ



రోడ్లను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పలు ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ, అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి" అని తెలిపారు. అలాగే గ్రామానికి సంబంధించిన కొన్ని సమస్యలు, కులసంఘాల భవనాల నిర్మాణం వంటి అంశాలు తన దృష్టికి వచ్చినందున వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, లక్షెట్టిపేట,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22**



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం రోజున బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఈ వేడుకలను శ్రద్ధగా చేపట్టి, సాంప్రదాయ పాటలతో బతుకమ్మలను ఆడారు. ఈ సందర్భంగా సాయి తేజ వర్మ సెక్యూరిటీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ బోల్ల నాగరాజు ప్రత్యేక అతిథిగా హాజరై సిబ్బందిని ఉత్సాహపరిచారు.కోర్టు ముందు ఉన్న దుర్గాదేవి అమ్మవారి సమక్షంలో బతుకమ్మను సమర్పించి, సాంప్రదాయ గీతాలు ఆలపించారు.బతుకమ్మ చుట్టూ మహిళలు, సిబ్బంది ఉత్సాహంగా పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని ఐకమత్యం, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా జరుపుకున్నారు.బతుకమ్మ పండుగతో తెలంగాణ సంప్రదాయ సంస్కృతికి ప్రత్యేకతను అందరికీ చాటిచెప్పామని, ప్రతి సంవత్సరం ఇలాంటి ఉత్సవాలు మరింత భక్తి, భరితంగా జరగాలని పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

# వైభవంగా బతుకమ్మ మహోత్సవాలు

- జిల్లా కలెక్టర్ హైమావతి

**జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 22 (కోహెడ ప్రసాదరావు)**

జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగ వాతావరణం వెల్లి విరిసేలా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయాలని, జిల్లాలోని అన్ని



మున్సిపాలిటీలలో బతుకమ్మ హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు మరియు బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, మైకులను ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని, నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపేలా పెయింటింగ్, షార్ట్ ఫిలిమ్స్ కాంపిటేషన్ నిర్వహించి బహుమతులను అందజేయాలనీ, అన్ని ముఖ్య ప్రదేశాలలో సౌండ్ సిస్టం ద్వారా బతుకమ్మ పాటలను ప్లే చేయాలని, మహిళా రచయితలచే బతుకమ్మ ఉత్సవాల పై కథనాలు ప్రచురించాలని, అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం మేళాలను నిర్వహించాలని, గ్రామీణ క్రీడలను నిర్వహించాలని, మహిళలచే 5కే రన్, టు కే నిర్వహించాలని, కలెక్టరేట్ లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలని, 30వ తారీకు సద్దుల బతుకమ్మ రోజు కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగులచే పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగరాజమ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ కు విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయండి,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22:**



మంచిర్యాల జిల్లా లో ఉన్న జాతీయ రహదారి 63 పై భీమారం గ్రామం వద్ద ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంకు విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, సోమవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్, బి ఆర్ ఎస్ యువజన విభాగం చెన్నూర్ నియోజకవర్గం అధ్యక్షుడు వేముల శ్రీకాంత్ గౌడ్ వినతి పత్రం అందజేశాడు,

# జిల్లా రైతులకు యూరియా కొరత తీర్చాలని కలెక్టర్ వినతి పత్రం అందజేసిన

- మంచిర్యాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి జాడి గంగాధర్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22**

మంచిర్యాల జిల్లాలో అన్ని మండలాల్లో యూరియా కొరత ఉందని ఆ కొరత తీర్చాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్ వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు యూరియా లేక అల్లల్లాడుతున్నారన్నారు. ప్రస్తుతం రైతులు వేసుకున్న వరి పైరు పొట్ట దశకు చేరుకున్న తరుణంలో, సరిపడ యూరియా లేకపోవడంతో



దిగుబడి తగ్గే ప్రమాదం ఉందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఇంత యూరియా కొరత లేకుండా అందించారు అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా దొరకడమే గగనమైందన్నారు. యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిల్చోని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక్క పాస్ బుక్కు ఒకే యూరియా బస్తా ఇవ్వడం సరికాదన్నారు. ఎకరానికి ఒక యూరియా బస్తా ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో జష్నే ఈద్-మిలాద్ ఉన్ నబీ..



నెల్లూరు వెంకటేశ్వరం భగత్ సింగ్ కాలనీ మష్ కూర్ నగర్ లో అనంతసాగరం ఆస్తాన-ఏ- ముష్ కూరియా కు చెందిన గురు వర్యులు సాని. మష్ కూర్ అలీషా ఖాదరి ఉరఫ్ తన్వీర్ వారి ఆధ్వర్యంలో జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఎంతో వైభవంగా జరిగింది, జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు నేపథ్యంలో మసీదు ప్రాంగణంలో 500 మందికి వస్త్ర దానం, గొప్ప రుచికరమైన అన్నదానం కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా అనంతసాగరం దర్గా పీఠాధిపతులు గురువర్యులు శ్రీ సాని సాహెబ్ ఆయన మాట్లాడుతూ.. భగత్ సింగ్ నగర్ లో మష్ కూరియా మసీదు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన అన్నారు, అనంతరం యావత్ మానవాళి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఖాజి హాఫిజ్ హజరత్ ముస్తఖ్ సాహెబ్, హజరత్ జావీద్ రజా దావతె ఇస్లాం ఇమామ్ మస్జిద్ ఎ రహమతియా, హజరత్ మౌలానా ఫాజిల్ బర్కాతి, నాత్ ఖ్వాన్ మెహమ్మద్ జబి, సయ్యద్ తన్విర్ సాహెబ్, అహమద్ రజా, గౌస్ అలిషా రఫాయిల్ ఖాదరి, సుబాని మష్ కూరి, షబ్బీర్ మష్ కూరి, మైనారిటీ నాయకులు మైపాడు అల్లా బక్షు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం న్యూస్**

మానవ దేహానికి నాడీ వ్యవస్థ ఎంత ముఖ్యమో, దేశానికి నదీ వ్యవస్థ అంత ముఖ్యమని, నదులు లేకపోతే మన జీవితం కష్టతరమౌతుందని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ-దిశ నిర్దేశంతో, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు సూచనలతో ప్రపంచ నదుల దినోత్సవ సందర్భంగా ఈరోజు ఉదయం విజయవాడ ప్రకాశం బ్యారేజి దగ్గర వున్న కృష్ణవేణి తల్లి విగ్రహానికి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు స్థానిక జలవనరుల శాఖ అధికారులతో కలసి కృష్ణానది సుభిక్షంగా ఉండాలని స్మరించుకుంటూ పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



ఈ సందర్భంగా ఇదే విషయమై ఈరోజు సాయంత్రం విజయవాడలోని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఆదినుంచి నదుల చెంతన మానవుడు వ్యవసాయం చేసుకుంటూ అక్కడే నివాసాలు ఏర్పరచుకోవటంతో నాగరికతకు నాంది పలికిందని ఈ విధంగా మానవ జీవన మనుగడ నదులతో ముడిపడి ఉందని ఈ నదుల మీద మనం నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించుకుని డ్యామ్ ల ద్వారా జల విద్యుత్, కాలువల ద్వారా సాగునీరు, త్రాగునీరు, సరుకులకు జల రవాణాను వినియోగించు కుంటున్నామని అలాగే ఈ నదుల వలన ఏర్పడిన ఇసుక మన దేశ నిర్మాణ రంగంలో కీలకపాత్ర వహించి ఎంతోమందికి జీవనోపాధి కలుగుతోందని ఇలా మన రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నావంటి పెద్ద నదులు, ఏలేరు, చెయ్యేరు, పాపాఘ్ని, స్వర్ణముఖి వంటి చిన్న నదులు వున్నాయని, వీటిని పరిరక్షించుకోవలసిన సామాజిక బాధ్యత మనందరిమీద ఉందని వీటిని దురాక్రమణలకు గురికాకుండా కాపాడు కోవాలని, ఈ ఆక్రమణల వలనే గత సంవత్సరం అధిక వర్షాలకు కృష్ణానది, బుడమేరు ప్రధాన డ్రెయిన్ నుంచి వచ్చిన భారీ వరదల వల్ల విజయవాడ పట్టణం, కృష్ణా డెల్టా ఆయకట్టు అతలాకుతలమైన విషయం మనందరికి విదితమేనని, ఇదే కాకుండా ఆదినుంచి మనకు జీవనోపాధి కల్పించిన నదులను నదీమతల్లులుగా పూజించుకోవటం ఆనవాయితీ అని, దీనిలో భాగంగా కృష్ణా, గోదావరిలాంటి పెద్ద నదుల మీద పుష్కరాలు, కుంభమేళాలు వంటి సంబరాలు మనం జరుపుకుంటున్నామని, ఈ నదుల పూజించుకుని సంస్కృతిని కాపాడాలనే ఉద్దేశ్యంతో 2014-2019 లో జలసిరికి హారతి కార్యక్రమాన్ని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారని, మరలా ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇటీవల శ్రీశైలం జలాశయం దగ్గర జలసిరికి హారతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని తెలిపారు. నదుల అనుసంధానం ద్వారానే రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని బలంగా నమ్మిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014లోనే రాష్ట్రంలోని బహుదా, వంశధార, నాగావళి, ఏలేరు, గోదావరి, కృష్ణా, పెన్నా సప్తనదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టి మొదటి విడతగా కృష్ణా-గోదావరి నదులను పట్టిసీమ ద్వారా అనుసంధానం చేసి 2015-2019 లో 268 టి.ఎం.సి.ల గోదావరి జలాలను కృష్ణా డెల్టాలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 13 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరుగా ఇవ్వటం వలన రైతులకు రు.50 వేల కోట్ల ఆదాయం రావటమే కాకుండా భారతదేశ జి.డి.పి.లో కృష్ణాజిల్లా 2వ స్థానంలో నిలిచిందని తెలిపారు. ప్రపంచ నదుల దినోత్సవం 2025 నినాదం "మన నదులు - మన భవిష్యత్తు" స్ఫూర్తితో నీటి సంఘాల ప్రతినిధులు, జలవనరుల శాఖ అధికారులు,ఆయకట్టుదారులరూ రాష్ట్రంలోని ప్రధాన నదులను పరిరక్షించుకోవటానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రకాశం బ్యారేజి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.సత్య రాజేష్ , డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కటారి కోటేశ్వరరావు, జలవనరుల శాఖ సిబ్బంది పి.అప్పారావు, వి.కిరణ్ కుమార్, పి.భాస్కర రావు, ఏ.ఎస్.ఎన్. మూర్తి, వై.గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారుడు గురుజాడ


**-మహా కవి , గొప్ప రచయిత ఆయన .**
**-ఘనంగా గురజాడ అప్పారావు జయంత్సోవం.**
**-గురుజాడకు ఘన నివాళులర్పించిన వక్తలు.**

**కుందుర్పి, సెప్టెంబర్ 22, జనసముద్రం న్యూస్:**

ప్రముఖ రచయిత, తెలుగు భాషా సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారుడు, ఆయన రచనల ద్వారా సామాన్య ప్రజలకు చేరవేసిన తెలుగు వైతాళికుడు, సంఘసంస్కర్త గురజాడ, వెంకట అప్పారావునివక్తలు ఆయన సేవలను కొనియాడారు. ఆదివారం గురజాడ రచయిత 164 వ,

జన్మదినోత్సవం సందర్భంగా కళ్యాణదుర్గంలో విశ్రాంత ఉద్యోగుల భవనములో జన విజ్ఞాన వేదిక, విశ్రాంత ఉద్యోగులు సంయుక్తంగా ఏర్పాటుచేసిన సమావేశము జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు , కె ,చిత్తప్ప అధ్యక్షతన ఏర్పాటు చేశారు.తొలత గురుజాడ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విశ్రాంతి ఉద్యోగులు, పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. జె వి వి జిల్లా అధ్యక్షులు, చిత్తప్ప ,విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి ,తిప్పే స్వామి మాట్లాడుతూ. ఆయన విజయనగరంలో 18 62 సెప్టెంబర్ 29 జన్మించి, 1915లో నవంబర్ 30న తుది శ్వాస వీడారు. అంతేకాకుండా ఆయన విజయనగరంలో అధ్యాపకుడిగా పనిచేశారు కన్యాశుల్కం తెలుగులో నాటక పాలలో దేశంలోనే తొలి ఆధునిక రచనల్లో ఒకటిక వేరు పొందిన తని గుర్తు చేశారు . ప్రముఖ రచయిత తెలుగులో వ్యవహారిక సాహిత్య స్థాపకుడు గురుజాడ ఉన్నారు..శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందిన శాస్త్రీయ దృక్పథం లేకుండా నేటికీ మూఢనమ్మకాలను పాటిస్తున్నారని చెప్పారు, బాల్యవివాహాలు,లోని దుష్ట సంప్రదాయ లపై ఒక అద్భుతమైన నాటకం కన్యాశుల్కం అన్నారు .

కన్యాశుల్కం లాంటి దురాచారాలను ప్రతిఘటించిన గురజాడ, అదేవిధంగా దేశభక్తిని ప్రేరేపింప చేసిన దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్, సొంత లాభము కొంత మానుకు పొరుగువాడికి తోడు పడవోయ్ లాంటి దేశభక్తి గేయాలను సమాజానికి అందించారు. ముత్యాల సారములు అనే కొత్త కవిత చరణాన్ని రాశారని గుర్తు చేశారు.



పుత్తడి బొమ్మ పూర్ణమ్మ గేయ గాధను రచించారు వివరించారు.

ఈ కార్యక్రమంలో కృష్ణయ్య చౌదరి, పాండురంగ, కృష్ణమూర్తి. విజయకుమార్. మరెన్నా, ఇస్మాయిల్, ఫక్రుద్దీన్, రాజన్న, భగవాన్ దాస్, గంగప్ప, నరసింహులు, వీరభద్రయ్య, సోమశేఖర్, నాగరాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో ప్రతి గ్రామంపై ప్రత్యేక దృష్టి

**- ఇచ్చిన మాట ప్రకారం మండలాన్ని అభివృద్ధి పథంలో నడుపుతాం**
**- కూటమి ప్రభుత్వం లో అభివృద్ధికి పెద్ద పేట**
**- చమర్తికి ఘన స్వాగతం పలికిన ఒంటిమిట్ట రాచపల్లి తెలుగు తమ్ముళ్లు.**





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 22:**

ఒంటిమిట్టమండలంరాచ గుడిపల్లి గ్రామం రాచపల్లి తెలుగు తమ్ముళ్ల ఆహ్వానం మేరకు సోమవారం హాజరైన రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కి అడుగడుగునా రాచపల్లి గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ టపాసులు పేలుస్తూ ఘన స్వాగతం పలికారు మహిళలు హారతులు పడుతూ బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు ప్రజలు ఆయనకు దుశ్యాలువ కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మన రాష్ట్రముఖ్యమంత్రివర్యులునారాచంద్రబాబునాయు డు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ రోడ్లు త్రాగునీరు దేవాలయాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈకార్యక్రమంలోఒంటిమిట్టజడ్పిటిసిముద్దుకృష్ణారెడ్డి ఒంటిమిట్ట మండల అధ్యక్ష కార్యదర్శులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ గజ్జల శ్రీనివాసులు రెడ్డి నల్ల గొండు వెంకటసుబ్బారెడ్డి ఎంవి రమణ రోశయ్య ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు చైర్మన్ పాటూరు గంగిరెడ్డి క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విమానాశ్రయ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి : యార్లగడ్డ

**గన్నవరం :నియోజకవర్గ జన సముద్రం న్యూస్**

గన్నవరం విమానాశ్రయ విస్తరణ నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీలో కోరారు.శాసనసభవర్షా కాల సమావేశంలో భాగంగా సోమవారం అసెంబ్లీలో మాట్లాడిన యార్లగడ్డ విమానాశ్రయ విస్తరణ కోసం 2015 వ సంవత్సరం గన్నవరం మండలంలోని దావాజీగూడెం, బుద్దవరం, అల్లాపురం, అజ్జంపూడి గ్రామాల్లో 835 ఎకరాల భూమిని సేకరించారని భూములు ఇచ్చిన రైతుల సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. రైతులసమస్యలనుతక్షణమేపరిష్కరించాలనివిన్నవిం చారు. విమానాశ్రయ విస్తరణలో 423 మంది ఇళ్ళు కోల్పోగా వారిలో 300 మంది పేద ఎస్సీలు ఉన్నారని తెలిపారు. ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాసం కోసం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ఒక్కొక్కరికి ఐదు సెంట్లు భూమిలో ఇళ్ళు నిర్మించి ఇచ్చేందుకు కాలనీ ఏర్పాటు చేశారని ఈ కాలనీలో కనీస వసతులు లేవని, ఇక్కడ మౌలిక వసతుల కల్పనకు రూ.80 కోట్లు కేటాయించాలని కోరారు. అదే విధంగా ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితులకు ఒక్కొక్కరికి తొమ్మిది లక్షల పరిహారంగా ఇవ్వాల్సి ఉందనిఇందునిమిత్తంరూ.59కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దావాజీగూడెంలో మైక్రో కాల్వ నిర్మాణం కోసం 45 ఇళ్ళు తొలగించారని నిర్వాసితులకు వారికి రూ.50 వేలు చొప్పున అద్దె ఇవ్వాల్సి ఉందన్నారు. విమానాశ్రయానికి భూములు ఇచ్చిన రైతులకు రూ.27 కోట్లు కౌలు బకాయిలు విడుదల చేయాలని యార్లగడ్డ కోరారు. రూ.459 కోట్లతో చేపట్టిన విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. విమానాశ్రయ విస్తరణ కోసం సీతారామచంద్రస్వామి ఆలయం,



వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల భూములు 4.30 ఎకరాలు సేకరించారని ఆభూములకురాజధానిలో భూముల కేటాయించాలని అసెంబ్లీలో యార్లగడ్డ కోరారు.

# ధర్మాజీ గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 22**

చింతలపూడి నుండి విజయవాడ అసెంబ్లీ సమావేశాలకు బయలుదేరిన శాసనసభ్యులు ధర్మాజీగూడెంలోని పిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేసి విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు

ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచించారు

ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మందులు సిబ్బంది వివరాలు తెలుసుకొని ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తీరును ఆయన పరిశీలించారు

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సిబ్బంది పనిచేసి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు

అనంతరం ఆసుపత్రిలో దాత సహకారంతో నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు

# గౌరీ శంకరపురం లోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవ్రత మహెూత్సవాల.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.22.**

గౌరీ శంకరపురం లోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవ్రత మహెూత్సవాల మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు.

ఉత్సవాల రెండో రోజు మంగళవారం శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమీస్తారని దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ నేరుసు బోసు, ఈ.వో కందుల గోపాలరావు తెలియచేశారు.



# గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.22.**

గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయి. శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఉత్సవాల రెండో రోజు మంగళవారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిస్తారని దేవస్థానం ఈఓ కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పట్టపు చిన్నా తెలియజేశారు.

# నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో... శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాల





**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.22.**

నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో... శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాల తొలి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనం ఇచ్చిన అమ్మవారికి వేద పండితులు పునీత్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు... పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ముక్కులు చెల్లించుకున్నారు.

ఉత్సవాల రెండో రోజు మంగళవారం శ్రీ మంగళ గౌరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు హరిబాబు, ఈవో కొంగు శిరీష తెలియజేశారు. ఉత్సవ వేడుకలను దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు డి మహాలక్ష్మి, కే ప్రభు, ఎం రాముడు, బి శ్రీదేవి, ఏ విజయ కుమారి, బి జయలక్ష్మి పర్యవేక్షించారు.

# శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా శ్రీ కుంకుళ్ళమ్మ .



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు ఎంతో ఘనంగా సోమవారం ప్రారంభమయ్యాయి. విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే దేవస్థానం సిబ్బంది ఆలయాన్ని పరిసరాలను సుగంధ భరిత పుష్పమాలికలు మామిడి తోరణాలు అరటి బోదెలతో శోభయామానంగా తీర్చిదిద్దారు.ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం గర్భాలయంలో కొలువైన అమ్మవారికి అర్చకులు వేద మంత్రోచ్చారణతో కుంకుమ పూజలు చేశారు. ఆలయ యాగశాలలో పండితులు చండీ హెూమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యవహచన అఖండ దీపారాధన , కలశ స్థాపన , సాయంత్రం లలితా సహస్రనామ పారాయణములు, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ముందుగా శరన్నవరాత్రి మహెూత్సవంలో శ్రీ కుంకుళ్ళమ్మ బాల త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిస్తారు .బాలాదేవి ఎంతో మహిమాన్వితమైనది. శ్రీ బాల మంత్రం సమస్త దేవి మంత్రాలు ముఖ్యమైనది .అందుకే శ్రీ విద్యోపాసకులకి మొట్టమొదట బాల మంత్రాన్ని ఉపదేశిస్తారు. మహా త్రిపుర సుందరీ దేవి నిత్యం కొలువుండే పవిత్రమైన శ్రీ చక్రంలో మొదటి అమాగయం లో ఉండే మొదటి దేవత శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అందుకే ముందుగా బాలాదేవి అనుగ్రహం పొందితేనే శ్రీ మహా త్రిపుర సుందరీ దేవి అనుగ్రహాన్ని పొందగలం దసరా మహెూత్సవాల్లో భక్తులకు పూర్ణఫలం అందించే అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అని అన్నారు.

# క్యాంపస్ ప్లేస్మెంట్స్ పొందిన విద్యార్థులు

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22.**



నూటన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు ది. 20.09.2025 నాడు జరిగిన క్యాంపస్ ప్లేస్మెంట్ లో సెంట్రీ లాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్వేర్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్స్ నందు సిఎస్సి విభాగానికి చెందిన ముగ్గురు విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ జొన్న శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ బి. నరసింహారావు, టిపిఓ రామ్మోహన్ రెడ్డి మరియు ఇతర హెచ్ ఓ డి లు విద్యార్థులను అభినందించారు.

# శ్రీ వాసవి మాతగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమల క్షేత్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రి మహోత్సవాలు

ఎంతో ఘనంగా సోమవారం ప్రారంభమయ్యాయి. విశేష పూజలు నిర్వహించారు. ఆలయాన్ని పరిసరాలను సుగంధ భరిత పుష్పమాలికలు మామిడి తోరణాలు అరటి బొదెలతో శోభయా మానంగా తీర్చిదిద్దారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారిని శ్రీ వాసవి మాతగా భక్తులకి దర్శమించారు.అనంతరం గర్భాలయంలో కొలువైన అమ్మవారికి అర్చకులు వేద మంత్రోచ్చారణతో కుంకుమ పూజలు మరియు సహస్రనామార్చన పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈనెల 30వ తారీఖున మంగళవారం ఉదయం 9 గంటల 30 కు చండీ హెూమం, మరియు 11 గంటలకు అన్న సమారాధన . అదే రోజు సాయంత్రం 5 గంటలకు రథోత్సవం పురవీధుల్లో నిర్వహింపబడును అని ఆలయ ట్రస్ట్ యాజమాన్యం తెలిపారు.

# పట్లవీడు గ్రామంలో జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 22

ఏపీ ప్రభుత్వం పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డును ప్రవేశపెట్టింది. ఈ స్మార్ట్ కార్డులో ఎటువంటి రాజకీయ నాయకులు, బొమ్మలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రను ముద్రించి ఉన్న స్మార్ట్ కార్డులని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల ఏడుకొండలు , బీరవల్లి అక్కిరెడ్డి, బోయిన చిన్న లింగయ్య, కొండా ముసలయ్య, జి.లింగారావు, షేక్ గఫూర్, షేక్ బాషా, రాచూరి రఫీ, తాటికొండ జ్యోజి రెడ్డి, వీఆర్వో జి. శ్రీనివాసరావు, డీలర్ ఉప్పలపాటి బ్రహ్మయ్య మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవాలయంలో జరుగనున్న దేవి నవరాత్రులు

జనసముద్రంన్యూస్, దుర్గి, సెప్టెంబర్ 22:

దేవీ నవరాత్రుల్లో భాగంగా కలియుగ దైవమైన పల్నాడు జిల్లా దుర్గి మండల పరిధిలోని అడిగోప్పల గ్రామ శివారులో వెలిసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో దసరా నవరాత్రులు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు మరియు భక్తులు పాల్గొన్నారు నవరాత్రుల్లో భాగంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం ఈవో శేషాద్రి నాయుడు, చైర్మన్ యాగంటి వెంకటేశ్వర్లు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు.



# చింతలపూడి పోలీస్ స్టేషన్ కు వందలాదిగా తరలివచ్చిన జనం.




జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 22

తెలుగుదేశం సీనియర్ నాయకుడు- పట్టాయి గూడెం సూరనేని గోపి పై ఎలక్ట్రానిక్ మీడియాలో (సాక్షి టీవి) అసత్య కథనాలు ప్రచారంకావటంతో గ్రామంనుండి భారీగా తరలివచ్చిన గ్రామస్థులు.

చింతలపూడి స్టేషన్లో పిర్యాదు చేసిన సూరానేని గోపి.

ఈ నెల 4తారీఖున పట్టాయగూడెంలో ఒక వివాహిత(47)పై మారం అప్పారావు (52) అనే వ్యక్తి హత్యాచార యత్నం.

మారం అప్పారావు పై గోపి అక్రమ కేసు నమోదు చేయించారంటూ సాక్షి టీవిలో కథానాలు రావటంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

# చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామము లో ఎక్సైజ్ దాడులు (200) లీటర్లు బెల్లపు ఊటును ధ్వంసం





జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 22

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు . కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు . ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో , ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా చేను పోతురాజు మరియు గోళ్ళ మంగారావు కు సంబంధించిన (200) లీటర్లు పులిసిన బెల్లపు ఊటును ధ్వంసం చేసి , (10) లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని , వారిద్దరిని అదుపులో తీసుకొని,ఇద్దరువ్యక్తుల పై కేసు నమోదు చేయడమైనది!

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన పడమటి జగన్మోహన్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.22)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి.వారితో పాటు నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి ఉన్నారు.

# దళిత మహిళ కు న్యాయం చేయండని ఎమ్మార్వో కి వినతి పత్రం ఇచ్చిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం నాయకులు






జనసముద్రంన్యూస్, మాచర్ల , సెప్టెంబర్ 22

ది.22-09-2025 సోమవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో విజయపురి సౌత్ నాగార్జునసాగర్ గ్రామానికి చెందిన ఆరుముళ్ళ ఎలిశమ్మ వారి పూర్వీకుల నుండి సాగు చేస్తున్న భూమికి నాగులవరం రెవెన్యూ పరిధిలోనీ సర్వే నంబర్ 957 లోని 3 ఎకరాల ప్రభుత్వ భూమికి డీకే పట్టా ఇవ్వాలని కోరుతూ దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో అర్జిదారు రాలైన ఎలిశమ్మతో కలిసి తహశీల్దర్ బందెల కిరణ్ కుమార్ కు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అర్జీని వివరిస్తూ... నాగులవరం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 957లో 3 ఎకరముల ప్రభుత్వ భూమిని మాచర్ల మండలం విజయపురి సౌత్ నాగార్జునసాగర్ గ్రామ నివాసి అయిన ఆరుముళ్ళ ఎలిశమ్మ వారి పూర్వీకుల నుండి సాగు చేస్తున్న ఈ భూమిని గత 15 సంవత్సరముల నుండి సాగు చేస్తూ పంట పండిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుందని

ఈ భూమియే వీరికి జీవనాధారం అని, వీరికి స్థిర చరాస్తులు వేరే భూములు ఏమి లేవు అని ఎలిశమ్మ సాగు చేసుకుంటున్న ఈ భూమికి డీకే పట్టా మంజూరు చేయాలని,ఈవిషయంపై పీజీఆర్ఎస్ లో పలుమార్లు ఉన్నతాధికారులకు, క్రింది స్థాయి

అధికారులకు దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని నేటికీ ఎలిసెమ్మ సాగు చేసుకుంటున్న భూమికి పట్టా ఇవ్వలేదని ఇప్పటికైనా సంబంధిత మాచర్ల తహశీల్దర్ వారు ఈ విషయంలో జోక్యం చేసుకొని దళిత కులానికి చెందిన దళిత మహిళ అయిన ఆరుముళ్ళ ఎలిశమ్మకు డీకే పట్టా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై తహశీల్దాలర్ బందెల కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందించి ఎలిశమ్మ సాగు చేసుకుంటున్న భూమిని పరిశీలించి న్యాయం చేస్తానని తెలిపారు.

# కారంపూడి పల్నాటి వీరుల తిరునాళ్ళ ను ఈ ఏడాది ఘనంగా నిర్వహిస్తాం : కారంపూడి టీడీపీ నాయకులు



జనసముద్రంన్యూస్, కారంపూడి, సెప్టెంబర్ 22 :

ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన కారంపూడి పల్నాటి వీరుల తిరునాళ్ళ ను ప్రభుత్వమే నిర్వహిస్తుందని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్ అన్నారు. సోమవారం ఆర్ అండ్ బీ బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తిరునాళ్ళ నిధులను దుర్వినియోగం చేసింది అని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత గత సంవత్సరం తిరునాళ్ళ ను ఘనంగా నిర్వహించి రాష్ట్రంనలుమూలలనుంచిమంత్రులను,శాసనసభ్యుల ను,పార్లమెంట్ సభ్యులను తీసుకువచ్చి పల్నాటి వీరుల చరిత్రను రాష్ట్ర వ్యాప్తంగా చాటి చెప్పిన ఘనత మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కే దక్కిందని అన్నారు. మరో రెండు నెలల్లో జరగనున్న వీరుల తిరునాళ్ళ కు సంబంధించి ఏర్పాట్ల పై త్వరలోనే మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులు, ప్రజలు ,నేతలు,నిర్వాహకులతోసమావేశంనిర్వహించనున్నార ని వారు తెలిపారు. వీరుల గుడిని పర్యాటక ప్రాంతంగాతీర్చిదిద్దడానికిజూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులు చేపడతారని వారు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే వీరాచార వంతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి తిరునాళ్ళ ను ఘనంగా నిర్వహించాలని జూలకంటి బ్రహ్మానందరెడ్డి చర్యలు తీసుకుంటున్నారని వారు అన్నారు. భక్తులకు అవసరమైన షెడ్లు,బాత్రూమ్ ల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశారని వారు తెలిపారు. వీరుల తిరునాళ్ళ చరిత్రను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర ప్రభుత్వం తరపున తిరునాళ్ళ వేడుకలుజరిపేలాకృషి చేసిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి,పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు కి, పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి కారంపూడి మండల ప్రజానీకం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి, సొసైటీ అధ్యక్షుడు నాగారపు రామకృష్ణ , చెన్నకేశవస్వామిఆలయచైర్మన్ లక్ష్మీనారాయణ,నేతలు కటికల బాలకృష్ణ,తండా మస్తాన్ జానీ,బాలూ నాయక్,నాగులు నాయక్,పలిశెట్టి రాఘవ ,గుర్రపుసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్ బోధన రద్దు దళితుల గిరిజనుల, వెనుకబడిన తరగతుల పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేయడమే గన్నవరం మండలం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి

గన్నవరం నియోజకవర్గ జన సముద్రం న్యూస్

పేదలు తలరాతలు మార్చేసీబీఎస్ఈ సిలబస్ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నా పద్ధతిని కూటమి ప్రభుత్వం రద్దు చేయడం దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారిని ఉన్నత విద్యకు దూరం చేయడమేనని గన్నవరం మండలం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి తీవ్రంగాఖండిస్తున్నాం. అన్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే కార్యక్రమాలను రద్దు చేయడం ఎంతవరకు సమంజసం? గత ఐదు సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతి పేదవాడికి విద్య ఉచితంగా అందాలని నాడు నేడు,ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ఈ,ఐబీ వైపు అడుగులు వేస్తూ టోఫెల్ విద్య, డిజిటల్ క్లాస్ రూమ్స్,విద్యార్థులు పోటీ పరీక్షలను ఎదుర్కొనే నిమిత్తం వారిలో నైపుణ్యం పెంచడానికి ట్యాబుల పంపిణీ పేద విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం నాణ్యమైన ఆహారం అందించి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అగ్రిపీఠం వేసింది.ఉదాహరణకు గత మూడు నేలల క్రితం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యన్ టి ఆర్ జిల్లా నందిగామ ఏరియాలో అంబేద్కర్ గురుకుల పాఠశాల సందర్శించినప్పుడు ఆ పాఠశాల విద్యార్థినులను ఆయన తెలుగులో కొన్ని ప్రశ్నలు అడిగితే పిల్లలు అందరూ ఎంత చక్కగా ఇంగ్లీష్ లో సమాధానం చెప్పింది మీడియా ద్వారా ప్రజలు చూసారు.అది జగన్ ప్రభుత్వం పేదవిద్యార్థులకు ఉన్నత విద్యకు ఇచ్చిన అవకాశాలు. కానీ ప్రస్తుత ప్రభుత్వం విద్యను వ్యాపార దృక్పథంతో చూస్తూ ఉచితంగా పేదవాడికి అందే విద్యను నిర్లక్ష్యం చేయడం దేనికి నిదర్శనం? రాష్ట్రంలో పేదవారు చదువుకోకూడదా? ధనిక వర్గాలే చదువుకోవాలా? ప్రైవేటీ స్కూల్స్ బాగుండాలి.. ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయిపోవాలనేది కూటమి ప్రభుత్వం అభిప్రాయంలాగాఉందన్నారు.పేదరికంనుశాశ్వతం గా నిర్మూలించే ఆయుధం చదువు మాత్రమే. కాబట్టి ప్రభుత్వం వారు ప్రభుత్వ పాఠశాలలలో సీబీఎస్ఈ సిలబస్ రద్దు చేయడాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించి గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విషయంలోతీసుకువచ్చినసంస్కరణలనుసమర్ధవంతం గా ముందుకు తీసుకువెళ్లి ప్రభుత్వం పాఠశాలల పిల్లలు ప్రపంచ స్థాయి చదువులను చదువుకునే అవకాశాలు లేకుండా చేస్తే కూటమి పార్టీలకు పేద ప్రజలేతగినగుణపాఠంచెబుతున్నారనిహెచ్చరిస్తున్నా ను అన్నారు.



# చౌటపాపాయపాలెంలో మహిళలకు వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్

(జన సముద్రం )(రాజుపాలెం)

మండలం చౌటపాపయపాలెం గ్రామంలో స్వస్తి నారి స్వశక్తి పరివార అభయాన్ భాగంగా ముందుగా సిహెచ్ఓ ప్రియదర్శిని అందరి చేత ప్రతిజ్ఞ చేయించడంజరిగింది . తర్వాత కూటమి నాయకులు గ్రామ పెద్దలు వైద్య శిబిరాన్ని ప్రారంభించినారు డాక్టర్ తేజ్ నాయక్ గారు మాట్లాడుతూ ఒక కుటుంబంలోని మహిళ ఆరోగ్యకరంగా ఉంటేనే ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మన గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం నా ప్రారంభించిన స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం లో స్త్రీలకు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మరియు దినచర్య రుతు చర్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలియపరిచారు గ్రామంలో జాతీయ ఆయుర్వేద డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు డాక్టర్ తేజ్ నాయక్ మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన ఆడపిల్లలకు సంబంధించిన వ్యాక్సిన్లు సమీప ఆస్పత్రుల్లో చేయించుకోవాలని సూచించారు. ప్రతి మహిళ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని



పేర్కొన్నారు. పోషణ పక్వాడ గురించి రమాదేవి సూపర్వైజర్ స్టాల్ ఏర్పరిచి అంగన్వాడి టీచర్లు కూడా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ వసంతరావు ప్రియదర్శిని శిరీష ఏఎన్ఎంలు సుజాత మల్లీశ్వరి మస్తాన్ బి నాగమణి సునీత భాయ్ లక్ష్మి రాజ్యలక్ష్మి ఆశలు పెద్దమ్మ మాధమ్మ ఈశ్వరమ్మ అంజలి కోటమ్మ మాధవి జయ ధనలక్ష్మి సామ్రాజ్యము జయలక్ష్మి సూపర్వైజర్లు జీవన్ హోయ్ సిబ్బంది లక్ష్మీనారాయణ యోగ టీచర్ వెంకటరమణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం,సెప్టెంబర్ 23.2025

# జల ఉధృతిలో కొట్టుకోపోయిన రత్నంపేట,పాడి గ్రామాల మధ్య బిడ్జి.



కొయ్యూరు,జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 22

అల్లూరి జిల్లాలో,కొయ్యూరు మండలంలో కురిసిన భారీ వర్షాలకు రత్నంపేట,పాడి గ్రామాల మధ్యలో ఉన్న బిడ్జి కొట్టుకోపోయింది. ఈ బిడ్జి మీదుగానే దాదాపు పది గ్రామాల ప్రజలు కృష్ణాదేవిపేట గాని, మండల కేంద్రమైన కొయ్యూరు వెళ్ళడానికైన ఈ బిడ్జి మీదుగానే ప్రయాణం సాగిస్తారని,వారం వారం కనీస అవసరాలు తీర్చే సరుకులు తెచ్చుకోవడానికైనా సంతకు వెళ్లాలంటే వీలు పడటంలేదని,ఇన్ని బాధలు ప్రజలు భరిస్తుంటే అధికారులుకు తెలిసిన కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తుడు నూకరాజు నడిగట్ల,గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు పటించుకొని బిడ్జి మీద ఆధారపడి రాకపోకలు సాగిస్తున్న ఆయా గ్రామాల ప్రజల గోడు పట్టించుకోని ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు.

# చిరు వ్యాపారులు కడుపు కొడుతున్న కూటమి ప్రభుత్వం.





జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,సెప్టెంబర్22

విశాఖ నగరంలో జీవీఎంసీ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రోడ్డు పక్కన ఉన్న బడ్డీలును ,తోపుడు బండ్లు తొలిగించడాన్ని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు శ్రీ కె.కె రాజు గారు తీవ్రంగా ఖండించారు.ఈమేరకు సీతమ్మదార SFS స్కూల్ వద్ద తొలగిస్తున్న బడ్డీలను స్థానికులతో కలిసి అడ్డుకున్నారు.కూటమి ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఎటువంటి పోరాటానికైన సిద్ధమని అన్నారు.

వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ఎన్నడు ఇటువంటి చర్యలకు పాల్పడలేదు అని అన్నారు.

ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు గారు,తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు గారు,గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి గారు,యూత్ వింగ్ జోనల్ ప్రెసిడెంట్ అంబటిశైలేష్,సీనియర్నాయకులుతాడిజగన్నాధరెడ్డి,నాగేశ్వరవు,జీలకర్ర నాగేంద్ర,ముచ్చల సంతోష్, పి.హరి,కె.సత్యనారాయణ,అప్పలరాజు,నవీన్,సంఘం నాయకులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22

మండల కేంద్రంలోని విశ్వభారతి పాఠశాల సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వెలసిన శ్రీ సర్వమంగళా దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయని ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ , చంద్రశేఖర్ రెడ్డి , ఆలయ ధర్మకర్తలు గొర్ల భుదేవమ్మ , మోహన్ రెడ్డి , ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి , ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రతీ రోజు ఉదయం 7:30 గంటలకు అభిషేకం , అలంకరణ , పూజ సాయంత్రం 6:00 గంటలకు కుంకుమార్చన , అమ్మవారి మహా మంగళహారతి జరగబడును. కావున ఆలయంలో జరిగే ప్రతీ కార్యక్రమాలకు భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు

# శ్రీ స్వామి వారి అద్దాల మండపం నిర్మాణార్థం 1 కోటి రూపాయలు భారీ విరాళం .

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22

ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అద్దాల మండపం నిర్మాణార్థం సోమవారం నాడుఏలూరువాస్తవ్యులబి.కొండలరావు 1,00,00,000 /-రూపాయలు చెక్కు ద్వారా ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి విరాళం బ్రాండు ను అందజేసి దాత ను సత్కరించిస్వామివారి ప్రసాదాన్ని అందించి కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు. ఆయనకు ఈవో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా శ్రీ శ్రీ శ్రీ కండిగులమ్మ తల్లి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారక తిరుమల మండలం గుండు గోలుగుంటలో శ్రీ శ్రీ శ్రీ కండిగులమ్మ , పోతురాజు స్వామి వార్ల ఆలయం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా సోమవారం ప్రారంభమయ్యాయి. విశేష పూజలు నిర్వహించారు.

ఆలయాన్ని పరిసరాలను సుగంధ భరిత పుష్పమాలికలు మామిడి తోరణాలు అరటి బోదెలతో శోభయా మానంగా తీర్చిదిద్దారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం గర్భాలయంలో కొలువైన అమ్మవారికి అర్చకులు వేద మంత్రోచ్చారణతో కుంకుమ పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈనెల 24న బుధవారం నాడు నిప్పుల గుండం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

29న సోమవారం అన్న సమారాధన కార్యక్రమం ,జరుగుతుందని ఆలయ కమిటీ వంశపర్య ధర్మకర్త చిలుకూరి ధర్మారావు తెలిపారు. అక్టోబర్ 2 వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. భక్తులు గమనించగలరు అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిలుకూరి నాగ వెంకట ఫణి కుమార్, ఉప అధ్యక్షులు మధ్యాహ్నపు రాంబాబు, ఆలయ కమిటీ సభ్యులు.

# కాంప్లెక్స్ భూమిపూజ లో పాల్గొన్న

## తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22

రాయచోటి పట్టణం గాలివీడురోడ్ గంగమ్మ ఆలయం దగ్గర అనిల్ కుమార్ యాదవ్ కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమానికి యాజమాన్యం ఆహ్వానం మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి,టీటీడీ పాలకమండలిమాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు



# ఐదో షెడ్యూల్డ్ నే మార్చేస్తారా?ఇంచి భూమి కూడా మార్చడానికి వీల్లేదు-ఆదివాసీపార్టీ,ఆదివాసీ జెఏసి



కొయ్యూరుజనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 22

ఐదో షెడ్యూల్డ్ భూభాగాన్నే మార్చేస్తారా,ఐదో షెడ్యూల్డ్ నుండి ఇంచి భూమిని కూడా నాన్ షెడ్యూల్డ్ లోకి మార్చడానికి వీల్లేదని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు తీవ్ర స్థాయిలోహెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనంతగిరి మండలంలో గల ఐదు పంచాయతీలు తప్పా మిగతా భూభాగమంతా భారత రాజ్యాంగంలో గల ఐదో షెడ్యూల్డ్ భూభాగంలో ఉన్నదన్న విషయం గుర్తుపెట్టుకోవాలని,అల్లూరి జిల్లాలో గల కొయ్యూరు మండలంపూర్తిగాఐదోషెడ్యూల్డ్ భూబాగం.రాష్ట్రంలో జిల్లాలు,మండలాలు పునర్విభజన జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు జరుపుతున్న తరుణంలో కొయ్యూరు మండలంలో గల కొన్ని పంచాయతీలు అనకాపల్లి జిల్లాకు ఆనుకొని ఉన్నాయి. ఈ పంచాయతీలను ఒక మండలంగా ఏర్పాటు చేసి ఆ మండలాన్ని అనకాపల్లి జిల్లాలో కలపుతామని కొంతమంది కొయ్యూరు మండలానికి చెందిన తెదేపా గిరిజనేతర నాయకులు,నాయకులమని చెప్పుకొనే బోగస్ గిరిజనులు అంటున్నారని,ఈ పంచాయతీ పరిధిలోని ఉన్న గిరిజనేతరుల దగ్గర నుండి రేషన్ కార్డుకి రేటు ఫిక్స్ చేసి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి పాడేరు నియోజకవర్గం తెదేపా ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో అమరావతి వెళ్ళడానికి సిద్ధమైనట్లు తెలిసిందని,నాన్ షెడ్యూల్డ్ ప్రాంతంలో గల గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతంలో కలపాలని తోటి ఆదివాసీల కోసం ఆలోచిస్తూంటే కొయ్యూరు మండలానికి చెందిన కొంతమంది తెదేపా గిరిజనేతర నాయకులు ఇలాంటి పనులు చేస్తుంటే,ఈ ప్రాంతానికి చెందిన తెదేపా ఆదివాసీ నేతలు,కూటమి లో భాగస్వామ్యం కలిగిన బిజెపి,జనసేన నేతలు ఏమి చేస్తున్నారని,గిడ్డి ఈశ్వరమ్మ ఏ పని చెయ్యడానికైనా సిద్ధమేనని గత అనుభవాలను బట్టి తెలుస్తోందని,

భవిష్యత్తులో ఎమ్మెల్యేలుగా, ప్రజాప్రతినిధులుగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న కూటమి నేతలు ఇలాంటి ప్రజాస్వామిక వ్యతిరేక పనులను వ్యతిరేకించకపోతే మీ భవిష్యత్తును గోదారిలో కలపడానికి ఆదివాసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.గిరిజనుమని చెప్పుకునే బోగస్ గిరిజన నాయకులు రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్డ్ భూభాగంగిరిజనులదేఅన్నవిషయంగుర్తుపెట్టుకోవాలని,1979 నుండి కొంతమంది గిరిజనేతరలకు ప్రభుత్వం నుండి ఎటువంటి పథకాలు అందటం లేదని అంటున్నారు,

అందకపోతేనాన్షెడ్యూల్డ్ప్రాంతంలోకివెళ్ళిపోవచ్చు. అంతేకానీ షెడ్యూల్డ్ ప్రాంతంలో భూమిని పట్టుకొని వెళ్ధామంటే చేతులు ముడుచుకొని కూర్చోం.నాన్ షెడ్యూల్డ్ ప్రాంతంలో గల ఆదివాసీలు పడుతున్న అవస్థలు షెడ్యూలుప్రాంతంలోగలబాలారం,కంతారం ,అడాకుల ఆర్ కొత్తూరులలో గల ఆదివాసీలు పడకూడదంటే ఆయా గ్రామాల ఆదివాసీలు ఏకం కావాలని,మీకు అండగా భారత్ ఆదివాసీపార్టీ ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# రైతులకు సబ్సిడీ డ్రోన్ల పంపిణీ కార్యక్రమం

## రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22

సోమవారంలక్కిరెడ్డి పల్లె మండల అగ్రికల్చర్ ఆఫీసు నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్ ఆధ్వర్యంలో వ్యవసాయ యంత్ర పరికరాలు బ్యాంకులకు 80% రాయితీపై కిసాన్ డ్రోన్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ షఫీ నాయక్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం సులువుగా ఉపయోగకరమైన పరికరాలు , బ్యాంకులకు , సబ్సిడీ, ద్వారా పంపిణీకి , ఈ పథకం రైతులకు ఉపయోగపడుతుంది.

మండలంలో అన్ని గ్రామాల్లో రైతులకు సువర్ణ అవకాశం కల్పించారని కోరారు. దృఢ సంకల్పంతో రైతుబిడ్డగా,రైతులుబాధల్లో తెలుసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, రాష్ట్ర రవాణా , క్రీడ , మంత్రి మండిపల్లి రామ ప్రసాద్ రెడ్డి ఈ పథకం రైతులకు ఎంతో ఉపయోగకరమని మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు పోలాలకు ,పండ్ల తోటలకు , వరి పొలాల్లో, కూరగాయల సాగు, కోసం మందులు కోరకు పిచికారి చేసుకోవడానికి సులువుగా ఉండడానికి ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రాజ కుమారి, మల్లికార్జున నాయుడు, మహమ్మద్, రిజ్వాన్, రైతులు,టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ శిఖరం అభివృద్ధికి భక్తులు ఆర్థిక వితరణ

**-నీలంపల్లి, మంజునాథ 50 బస్తాలు సిమెంట్ వితర.**

**-కళసం ఏర్పాటు కోసం సహాయ, సహకారాలు ఇవ్వండి..**



కుందుర్పి, సెప్టెంబర్, 22, జనసముద్రం న్యూస్

మండల కేంద్రమైన కుందుర్పిలో అతి పురాతన ఘన చరిత్ర కలిగిన గుమ్మటం శివాలయం స్థానిక భద్రకుంట వద్ద వెలసిన విషయం విదితమే.అయితే ఈ ఆలయం శిఖరం వద్ద వర్షతాకిడి శివాలయం పైనుంచి శివలింగం పైన వర్షపు నీరు చుక్కలు కారేది. తద్వారా ఆలయం శిఖరం నిర్మాణం అభివృద్ధికి కోరకు భక్తులు పలువురు ఆర్థిక వితరణ చేసి తమ ఉదార స్వభావంను వారు ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఆ కమిటీ సభ్యులు తెలిపిన ఆలయంకు ఆర్థిక వితరణ చేసిన భక్తులు మరిన్ని వివరాలు ఇలా. సెట్టూరు స్టేషన్లో పనిచేస్తున్న ఎర్రగుంట గ్రామ వాసి పోలీస్ కానిస్టేబుల్ మంజన్న రూ,ఐదు వేలు,5,000లు కెంచంపల్లి గ్రామ, ఉపాధ్యాయుడు ,ఆర్, సుబ్బ రామప్ప ,రూ4000, లు వై,దుబ్బఎల్లప్ప గారి లింగన్న 5,000, లు, బిజెపి మండల మాజీ అధ్యక్షుడు , ఎస్కే ,గంగాధర రూ, 5,000, లు కుందుర్పి గ్రామ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూ, 6,600 లు, కళ్యాణదుర్గం మార్కెట్ యాడ్ డైరెక్టర్, వై బి ,ఓబయ్య రూ,2,000, లు ,రైతు మిత్ర రమేష్ రూ,2,000 లు, ఆదిగానిపల్లె రామ్మూర్తి,రూ, 2,000లు , కర్ణాటకలో నీలం పల్లి గ్రామవాసి, మంజునాథ ,50 బస్తాల సిమెంట్ ఆర్థిక వితరణ చేసి ఇతరులకు ఆదర్శంగా స్ఫూర్తిగా నిలిచారు. ఇలా రూ,500 రూపాయలు నుంచి రూ, 1,000 రూపాయలు దాకా ఆలయాభివృద్ధి ఆర్థిక వితరణ చేసిన వారు లేకపోలేదు. ప్రస్తుతం ఆలయ శిఖరం కార్యక్రమంను సంకల్పించారు. తద్వారా కర్ణాటక నాయక నట్టి గ్రామంలో ఐదుడుగుల ఎత్తు గల శిఖరం కలశం 30 కేజీలు బరువు 28అడగుల వెడెల్పు కలది.తయారీలో కలదు. తద్వారా దీని ధర విలువ సుమారు రూ,60,000లు వేల రూపాయలు చెల్లించాల్సి ఉంది. అయితే కుందుర్పి వాసి చాకలి, అంజి రూ, 22,000 లుఆర్థిక వితరణ చేయగా, మిగిలిన సోమ్ము రూ, 40,,000 లుదాకా మెటల్ షాపులో చెల్లించాల్సి ఉంది. ఫలితంగా భక్తాదులు , ప్రజలు ఎవరైనా సరే కలశ నిర్మాణం కోసం మానవత్వం ఉన్న ప్రజలు మహనీయులు మరింత ఆర్థిక వితరణ చేయాలని ఆలయ కమిటీ సభ్యులు నిలుపునిచ్చారు. ఏది ఏమైనా శిఖరం శిధిలావస్థలో చేరి శివాలయం ఆలయ మా అభివృద్ధికి అడిగిన వెంటనే ఆర్థిక సాయం అందించిన ఇతర దాతలకు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన మండల ఇన్చార్జ్ యనమల మదన్మోహన్





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22

లక్కిరెడ్డిపల్లి మండలం క్లస్టర్ కన్వీనర్,టిడిపి ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది మదన్ మాట్లాడుతూ. రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి , మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు టెక్నాలజీకి కేరాఫ్ అడ్రస్ అని చెప్పుకునే మన ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా జారీ చేసిన రేషన్ స్మార్ట్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికి జారీ చేయడం జరిగిందని రేషన్ డీలర్లు 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రజలకు అందుబాటులో ఉండి ఉచితంగాబియ్యంనుపంపిణీచేయడం జరుగుతున్నది అదేవిధంగా మరీ ముఖ్యంగా వికలాంగులకు మరియు 60 సంవత్సరాల పైబడిన వృద్ధులకు వారి ఇంటి వద్దకే డీలర్లు వెళ్ళి ఉచితంగా బియ్యంను పంపిణీ చేయడం జరుగుతున్నది. తెలియజేశాడు ఈ విధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నెల రోజుల పాటు డీలర్లు అందుబాటులో ఉండి ఉచితంగా బియ్యంను పంపిణీ చేస్తున్న ప్రభుత్వమని పాత ఈపాస్ మిషన్లు పనిచేయకపోవడంతో కొత్త ఈ పాస్ మిషన్లు తో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బియ్యం ను పంపిణీ చేయడం జరుగుతున్నది.

జారీచేసిన రేషన్ స్మార్ట్ కార్డులలో ఎటువంటి తప్పులు ఉన్నా..గ్రామ సచివాలయాలలో వాటిని సవరణ చేసుకోవడానికి అక్టోబర్ 31 వ తేది వరకు వెసులుబాటు ఇవ్వడం జరిగింది

లిఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి సేఫినాయక్,, మండల బిజెపి అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు, డీలర్ల సంఘం అధ్యక్షుడు మండ్ల రామాంజనేయులు , మండల తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య , ధన కుమార్, మల్లీ, మహమ్మద్, మల్లికార్జున్ నాయుడు గురు స్వామి రమణ, ఆదిమూలం గంగయ్య, మక్సూద్,పెయింట్భాస్కర్, రిజ్వాన్ చింతకుంటపల్లి బాబు,టిడిపి నాయకులు కార్యకర్తలు బూత్ యూనిట్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదుల నిరసన కార్యక్రమం




రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22

వివిధ కారణాలతో చనిపోతున్న న్యాయవాదులకు సంవత్సరంలో ఏదో ఒక రోజు ఉదయం కోర్టు పని గంటల్లోసంతాపాన్నితెలిపేసంస్కృతిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రద్దు చేయడాన్ని న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం పదిన్నర గంటలకు రాయచోటిబార్అసోసియేషన్ న్యాయవాదులందరూ ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి , సీనియర్ సివిల్ జడ్జ్ ప్రసూన, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్సుయోధనతోకలిసి విధులు బహిష్కరించడానికి గల కారణాలను తెలియజేసిన అనంతరం కోర్టు మెయిన్ గేటు వద్ద న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. రెడ్డి భాష మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ కారణాలతోచనిపోయినన్యాయవాదులకుసంవత్సరం లో ఏదో ఒక రోజున ఉ. 10:30 గం. కోర్టుకు హాజరుకాగానేన్యాయవాదులందరూ,న్యాయమూర్తు లతోకలిసిచనిపోయిన న్యాయవాదులకు సంతాపాన్ని తెలియజేసే సంస్కృతి ఎప్పటినుంచో వస్తున్నదని అయితే దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్ర హైకోర్టు ఈ కార్యక్రమాన్ని రద్దు చేసిందని అన్నారు.

హైకోర్టు సర్కులర్ వెనక్కి తీసుకోవాలి
ఐ.ఏ.ఎల్ డిమాండ్

చనిపోయిన న్యాయవాదుల సంతాప కార్యక్రమాన్ని ఉదయం 10:30 గం. కాకుండా న్యాయవాదులు, న్యాయమూర్తులు అందుబాటులో ఉండే అవకాశం లేనిసాయంత్రం జరుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సర్కులర్ ఇవ్వడం బాధాకరమని దీనిని తక్షణం వెనక్కి తీసుకోవాలని సంతాప కార్యక్రమాన్ని యధాప్రకారంకోర్టుల్లోన్యాయవాదులుజరుపుకునేలా చర్యలు తీసుకోవాలని భారత న్యాయవాదుల సంఘం అన్నమయ్య కడప జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్ , సహాయ కార్యదర్శి ఎం. ఖాదర్బాషా డిమాండ్ చేశారు.

ఉన్న సంస్కృతిని రద్దు చేయడం అంటే న్యాయవాదులందరినీ అవమానించడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పునరాలోచన చేసి పాత సంస్కృతిని పునరుద్ధరణ చేయాలని ఇచ్చిన సర్కులర్ ను వెనక్కి తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి పెద్దపీట వేస్తాం.
## -నూతన ఎంపీడీవో గా పదవి బాధ్యతలు స్వీకారం.



కుందుర్పి, సెప్టెంబర్, 22, జనసముద్రం న్యూస్ :

మండలఅభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి పెద్దపీట నేస్తానని,కుందుర్పి మండల నూతన ఎంపీడీవో, మాధవి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పి మండల పరిషత్ కార్యాలయానికి సోమవారం నూతన మండల అభివృద్ధి అధికారిగా మాధవి పదవి బాధ్యతలను స్వీకరించారు.

తొలత నూతన ఎంపీడీవోకు పుష్పగుచ్చాలు అందజేసి మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, అధికారులు , ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇక్కడ ప్రస్తుతం పరిపాలన అధికారిగా ఈ ,లక్ష్మీ శంకర్ ఎంపీడీవో గా పనిచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇంతకు మునుపు ఆమె బ్రహ్మసముద్రం మండలానికి ఉప ఎంపీడీవో అధికారిగా పనిచేశారు. ప్రస్తుతం ఆమె పదోన్నతిని పై కుందుర్పి మండలంకు ఎంపీడీవో అధికారిగా మాధవిని కల్పించినట్టు అనంతపురం జడ్పీ సీఈఓ శివశంకర్ ఉత్తరులు జారీ చేసి నియమించారు.కాగా మండలంలోని వివిధ గ్రామాలు పంచాయతీలకు తాగునీటీసమస్య, పారిశుద్ధ్యం వీది బల్బులు ఏర్పాటు సమస్య లుపైన ముఖ్యంగా శ్రద్ధ వహించి చర్యలు తీసుకుంటాంని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా భవన్ కార్మికులకు వరం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ కు శాలువా పూల మాలలతో గజమాలతో ఘన సన్మానం





జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ రవి

హుజూర్నగర్ టౌన్ ఇందిరా భవన్ కార్మికులకు వరం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం,- ఎరగాని నాగన్న గౌడ్ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,:: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలోని 25 లక్షల మంది బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ బోర్డులో నమోదైన కార్మికుల కొరకు, పెంచిన ఎక్స్గ్రేషియాల పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగినది, ఇందిరా భవన్ హుజూర్నగర్ లో ఈరోజు ఏర్పాటుచేసిన ఐఎన్టియుసి కార్మికుల సమావేశంలో, నాగన్న గారు మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వ నంతగా బిల్డింగ్ వర్కర్స్ కోసం, తెలంగాణ రాష్ట్రంలో, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు, గౌరవ మంత్రివర్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారు, కార్మిక శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గార్లు మరియు మిగతా మంత్రి వర్గంతో కలిసి, కార్మికుల పట్ల తీసుకున్న నిర్ణయానికి, కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, బిల్డింగ్ వర్కర్స్ కోసం గత 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డును, ఆరంభించి ఆరోజు, కార్మికులకు, యాక్సిడెంట్ ఎక్స్గ్రేషియారెండు లక్షలు నార్మల్ డెత్ ఎక్స్గ్రేషియా 60 వేల రూపాయలుగా ఆరంభించటం జరిగినది, అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు మరియు అంగవికలరులకు కూడా, కార్మికకుటుంబాల కు చెందిన,విద్యార్థులకు,ఈస్కీంద్వారాలబ్ధిచేకూరుతూనే ఉన్నది, ఇటీవల మంత్రివర్గ సమావేశంలో, అట్టి ఎక్స్గ్రేషియాను ఆరు లక్షల నుండి పదిలక్షలకు పెంచడం, లక్ష 30 వేల నుండి రెండు లక్షలకు పెంచటం, హర్షించదగ్గ విషయమని, అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న 30000 మంది కార్మికుల సంబంధించిన పెండింగ్ కేసులను పరిష్కరించుటకు గాను, కార్మికులకు ఇవ్వవలసినబెనిఫిట్స్జాప్యం లేకుండా అందించడం గాను, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల ఐఎన్టీయూసీ అనుబంధ యూనియన్ తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నుండి హర్షం వ్యక్తం చేయుచున్నట్లు నాగన్న గౌడ్ తెలిపినారు, అదేవిధంగా ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన అనేక కంపెనీలలో ఐఎన్టీయూసీ గుర్తింపు ఎన్నికల్లో విజయం సాధించుటలో భాగంగా, కుక్కడం విశాఖ వి బోర్డు కంపెనీలో జరిగిన గుర్తింపు ఎన్నికల్లో విజయం పొందిన కార్మికులు యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగన్న ను,ఘనంగా సత్కరించినారు,,,

కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుబెల్లంకొండగురవయ్య, బ్లాక్ ఐఎన్టీయూసీ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, మండల అధ్యక్షులుమేళ్లచెరువు ముక్కంటి, రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము, యూనియన్ అధ్యక్షులు కందుల వెంకన్న, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శీలం వీరయ్య, విశాఖ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూకపంగు నాగయ్య ,సోమ వెంకన్న, పోల గాని శ్రీనివాస్, కందుల శీను, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, విక్రమ్, అప్జల్,సంజీవరెడ్డి,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు,


# కనకదుర్గ దేవాలయంలో జరుగనున్న దేవి నవరాత్రులు

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 22

దేవీ నవరాత్రుల్లో భాగంగా కలియుగ దైవమైన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని యర్రబాలెం గ్రామంలో వెలిసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం హరిహర బాలనాగేంద్రస్వామి దేవస్థానంలో గల కనకదుర్గమ్మ వారి దసరా నవరాత్రులు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు మరియు భక్తులు పాల్గొన్నారు. నవరాత్రుల్లో భాగంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు..



# మందిర ప్రతిష్ట మహోత్సవ ఉజ్జీవ మహాసభలు







దొనకొండ సెప్టెంబర్ 22 జనసముద్రంన్యూస్ :

స్థానిక మండలంలోని నరసింహనాయుపాలెం గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో ఈనెల 23 ,24 తేదీలలో ఉజ్జివ మహాసభలు జరుగును. ఈ సభలకు ముఖ్య అతిథులుగా పాస్టర్ రాజేష్ హొసన్న మందిరం మచిలీపట్నం నుండి పాల్గొని ప్రసంగించురని నేగల జాషువా యెహోవా ఈరే పవర్ టెంపుల్ నంద్యాల నుండి పాల్గొని ప్రసంగించురని పి మోజేష్ కల్వరి కృప మినిస్ట్రీస్ బయ్యారం నుండి పాల్గొని ప్రసంగించురని సంఘ పెద్దలు తెలియజేయడమైనది. ఈ సభలకు మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము.

# క్రీడలు,పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని కలిసిన జగిత్యాల శాసన సభ్యులు

జగిత్యాల సెప్టెంబర్ 22 జనసముద్రం జిల్లా ప్రతినిధి

క్రీడలు పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కార్యాలయం లో కలిసి చల్గల్ లో 10 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణంలో వివేకానంద మినీ స్టేడియంలో మధ్యలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయటం వల్ల మైదానం చిన్నగా మారింది అని,జిల్లా స్థాయి క్రీడల సమయంలో ఇబ్బందిగా ఉందని,జగిత్యాల జిల్లా కు ఒక మైదానం ఏర్పాటు ఆవశ్యకం గా ఉందని,జగిత్యాల నిజామాబాద్ జాతీయ రహదారి లో చల్గల్ వాలంతరి క్షేత్రం లో స్థలం ఉందని ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ కూడా



మంజూరు అయినది అని,10 ఎకరాల్లో మినీ స్టేడియం నిర్మించాలని ,జగిత్యాల రాయికల్ కోరుట్ల కథలాపూర్ ధర్మపురి ప్రాంతాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని, జిల్లా స్థాయి క్రీడల సమయంలో జిల్లా కేంద్రానికి దగ్గర గా ఉండడం వల్ల రవాణా సౌకర్యం కూడా ఉందని,వాలంతరికి ఛైర్మెన్ గా ముఖ్యమంత్రి ఉండగా,వారి సలహాదారు వేం నరేందర్ రెడ్డికి గతంలోనే 10 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.మంత్రిశ్రీహరికి తెలుపగా సానుకూలంగా స్పందించిన మంత్రి స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు సానుకూలంగాస్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

# ఘనంగా పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.22)జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామానికి చెందిన బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్.వారితోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం, భీమారంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం,

జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 22:
మంచిర్యాల జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ని ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు, సోమవారం రోజున భీమారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలసి ప్రారంభించారు, రాష్ట్రకార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఉమ్మడి జైపూర్ మండలం గా ఉన్నప్పుడు జైపూర్ కేంద్రంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు, నూతనంగా ఏర్పాటు అయిన భీమారం మండల కేంద్రంలో అంబులెన్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేనందున వెంటనే ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకొని 15వ ఆర్థిక



సంఘం నిధులు కోటి 43 లక్షల రూపాయలతో ఆసుపత్రి భవనాన్ని నిర్మించి ప్రారంభించడం చాలా సంతోషించా దగ్గ విషయమని ప్రజలు వైద్య సేవలను పొందాలని ఆకాంక్షించారు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ 9 నెలల



కాలంలోనే ఆసుపత్రిని నిర్మించడం జరిగిందని, భీమారం మండల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిని అనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు

# ఓపెన్ జిమ్,డ్రైనేజీ పనులు ప్రారంభించిన మాజీ మేయర్ అజయ్ కుమార్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.22)జనసముద్రం న్యూస్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ రాజేష్ నగర్ లో ఓపెన్ జిమ్,శివ దుర్గా కాలనీలో 40 లక్షల నిధులతో నూతన డ్రైనేజీ పనులను బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రారం పెంచడం జరిగినది.అనంతరం మాజీమేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ సమగ్ర అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్,బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కొత్త చందర్ గౌడ్,కోఆప్షన్ మెంబెర్ బ్రహ్మణ్ణ గౌడ్,కుర్రి శివశంకర్,కొత్త ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు ఆరోపణలు పై స్పందించిన లౌక్య శ్రీ హాస్పిటల్ యాజమాన్యం




చింతపల్లి, సెప్టెంబర్ 22 (జన సముద్రం న్యూస్)

పుకార్లను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి

చింతపల్లి మండల పరిధిలోని గోడుకొండ్లలోని లౌక్య శ్రీ హాస్పిటల్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని హాస్పిటల్ యజమాని డాక్టర్ రాజేష్, డాక్టర్ లౌక్య, మేనేజింగ్ డైరెక్టర్ తేరేట్టిపల్లి వెంకటయ్య ఖండించారు. ఆస్పత్రి ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. హాస్పత్రిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పారదర్శకంగా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. తప్పుడు ప్రచారం పై అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని, నాణ్యమైన వైద్యసేవలందించడమే తమ ధ్యేయమని తెలియచేశారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## భార్యను రోకలిబండతో కొట్టి దారుణంగా హత్య చేసిన భర్త

## నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణం జంగాల కాలనీలో ఘటన

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22 నల్గొండ జిల్లా.దేవరకొండ

దేవరకొండ : వంట మాస్టర్ గా పనిచేసే గణేష్ తన భార్యరేణుక 28.జంగాల కాలనీలో నివాసం ఉంటున్నాడు కొంతకాలంగా వీరిద్దరి మధ్య తగాదాలు జరుగుతున్నాయి

ఆదివారం రాత్రి కూడా వీరిద్దరి మధ్య గొడవ జరగడంతో భార్య రేణుక తలపై రోకలిబండతో గణేష్ బలంగా కొట్టడంతో ఆమె మరణించింది పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి మృత దేహాన్ని తెరలించారు



## నేడు వైద్య నిపుణులతో ప్రత్యేక ఆరోగ్య శిబిరం

## - ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో - వైద్యాధికారి శ్రీవాణి



యాదాద్రి భువనగిరి జిల్లా ,(సెప్టెంబర్ 22)జనసముద్రం న్యూస్

భూదాన్ పోచంపల్లిలో నేడు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య నిపుణులచే ప్రత్యేక ఆరో గ్య శిబిరం నిర్వహించబడుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి తెలిపా రు. స్త్రీల ,పిల్లల ,కండ్ల ,జనరల్ వైద్య నిపుణులచే వైద్య చికిత్సలు చేయబడతా యని తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ని ర్వహించబడే ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని వైద్యాధికారి కోరారు.ఈ శిబిరానికి వచ్చేవారు వెంట తమ ఆధార్ కార్డు తీసుకొని రావాలని డాక్టర్ సూచించారు.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ

తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి

94941 84136

fb/janasamudram

www.janasamudram.com

www.epaper.janasamudram.com

youtube / janasamudram.com

## జీఎస్టీ తగ్గింపుతో దేశ ప్రజలు ముందే దసరా దీపావళి పండుగ చేసుకుంటున్నారు

- స్వదేశీ ఉత్పత్తులని ఉపయోగిద్దాం చేనేత వృత్తి ప్రోత్సహిద్దాం
- సుంకాల పేరిట భారతదేశాన్ని ట్రంప్ ఏమి చేయలేరు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు





జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

జీఎస్టీ తగ్గింపు తో పేద మధ్యతరగతి ప్రజలకు కొనుగోలు శక్తి పెరిగిందని దేశవ్యాప్తంగా పేదలకు మధ్యతరగతి ప్రజలకు దసరా దీపావళి పండుగ ముందుగానే వచ్చిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు అన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వము నూతనంగా పన్ను విధానం జీఎస్టీ తగ్గింపు అమల్లోకి రావడంతో భువనగిరి వర్తక సంఘం ఆధ్వర్యంలో సోమవారం జీఎస్టీ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ఎమ్మెల్సీ యాద్ రెడ్డి రాష్ట్ర నాయకులు బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు గూడూరు నారాయణరెడ్డి, వేముల అశోక్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాలు పన్ను విధానంలో సరళీకరణ మార్పులు చేస్తూ ముందుకు వెళ్తున్నాయని గుర్తు చేశారు. మనదేశంలో ఆర్థిక విధానాల మార్పు కోసం చేస్తున్న ప్రయత్నాలు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నూతన జీఎస్టీ అమల్లోకి రావడంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు రైతులకు ప్రజలకు కొనుగోలు శక్తి మరింత పెరిగిందని గుర్తు చేశారు. విదేశీ వస్తువులు వద్దు. స్వదేశీ వస్తువుల ముద్దు అన్నారు.దేశంలోనిఉత్పత్తులనువాటినిప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందుకు పోతుందని గుర్తు చేశారు. విదేశీ వస్తువుల వినియోగం ద్వారా మన సంపాదన 60% టాక్స్ రూపంలో విదేశాలకు లాభం చేకూరుతుందని అదే స్వదేశీ వస్తువులను ప్రోత్సహిస్తేదేశంమరింతఆర్థికంగా బలపడుతుందని అన్నారు.

ఎన్ని సుంఖాలు పెంచుకున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశాన్ని ఏం చేయలేరని గుర్తు చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే నాలుగో స్థానంలో ఉన్నదని అన్నారు. ఇప్పటికే చైనా దేశం శ్రీలంక నేపాల్ ను ఆర్థికంగా కొల్లగొట్టిందని ఆన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక విధానాలతో లక్షల మంది ట్యాక్స్ పెడు చేస్తున్నారని జీఎస్టీ తగ్గింపుతో ఎంతో మంది టాక్స్ పేడు చేయడానికి ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు .దేశ ప్రగతిని చూడండి హైవేలో గ్రీన్ హైవేలు 4. వే 6 వే దేశవ్యాప్తంగా ప్రస్తుతం 70 విమానాశ్రయాలు ఉంటే మన ప్రధాని నరేంద్ర మోడీ హ యంలో దేశంలోనేడు150విమానాశ్రయాలువిస్తరించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచంలోనే ప్రధాన నరేంద్ర మోడీని విశ్వ గురువుగా గుర్తింపు తీసుకొచ్చారని తెలిపారు. .జివిస్టి తగ్గింపుతో దేశానికి దసరా దీపాలు పండుగ ముందే వచ్చిందని ప్రజలంతా జివిస్టి తగ్గింపుతో హర్షం వెల్లిబుచారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతంలో ఒకప్పుడు స్వదేశీ వస్తువులు వస్త్రాలను హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ నాణ్యమైన ఉత్పత్తిని ఉపయోగించే వారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రత్నం పురం బలరాం సీనియర్ నాయకులు చంద మహేందర్ గుప్తా , శ్రీశైలం, రచ్చ శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, అచ్చయ్య, మోహన్ రెడ్డి, కోటి, భరద్వాజ్, నందు, కోటేష్, రామ్, కోటేశ్వర్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సిపిఐ జాతీయ మహాసభలో పాల్గొన్న కరీంనగర్ జిల్లా ప్రతినిధులు

కరీంనగర్(జనసముద్రం న్యూస్):

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ 25వ మహాసభలు 21 నుండి 25 వరకు పంజాబ్ రాష్ట్రం చండీఘర్ సిటీలోని కిసాన్ భవన్ లో ( సురవరం సుధాకర్ రెడ్డి నగర్) జరుగుతున్నాయని ఆ మహా సభలకు తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా నుండి సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామితో పాటుగా రాష్ట్ర కేంద్రం నుండి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డిలు హాజరైనట్టు పంజాల శ్రీనివాస్ తెలిపారు. మహాసభల ప్రారంభం రోజు భారీ బహిరంగ సభ జరిగిందని, సోమవారం మహాసభ ప్రారంభ సూచికగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సర్దార్ భగత్ సింగ్ మేనల్లుడు జగన్ మోహన్ సింగ్ ఆవిష్కరించారు.

పార్టీ పతాకంను సీపీఐ పంజాబ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి భూపిందర్ సాంబేర్ ఎగురవేశారు. అనంతరంప్రతినిధులమహాసభ ప్రారంభమయిందని మరో మూడు రోజులపాటు ప్రతినిధుల సభ జరుగుతుందని అందులో దేశవ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలపైకార్యదర్శి నివేదిక ప్రవేశ పెడతారని, పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మిక,కర్షక, ప్రజా సమస్యలపై నిర్వహించిన ఉద్యమాలపై, వాటి ఫలితాలపైచర్చలుజరుగుతాయనిశ్రీనివాస్తెలిపారు. పార్టీలో అత్యున్నతమైన జాతీయ మహాసభలో ప్రతినిధిగా మొట్టమొదటి సారి పాల్గొనడం తన అదృష్టంగాభావిస్తున్నాన్నని,మహాసభలస్ఫూర్తితోజిల్లాలోపార్టీని,ప్రజాసంఘాలను బలోపేతం చేయడం కోసం పనిచేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దుర్గాదేవి ఆగమన్ కార్యక్రమం





జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22: డిండి :

నల్లగొండజిల్లాగుండ్లపల్లిడిండి మండల కేంద్రంలోని భక్త మార్కండేయ దేవస్థానంలోని కనకదుర్గాదేవి మంటపం వద్ద నెలకొల్పే దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం డిండి పద్మశాలి సంఘంఆధ్వర్యంలోదుర్గాదేవిఆగమన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

షిరిడి సాయిబాబా దేవాలయం నుండి భక్త మార్కండేయ స్వామి దేవస్థానం వరకు భక్తిశ్రద్ధలతో డీజే పాటల నడుమ అమ్మవారి నృత్యాలతో మహిళలు దీపారాధనలతో అమ్మవారికి అంగరంగ వైభవంగాఘనస్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శ రైతు "శ్రీ పోటు రంగారావు" ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న

## "స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.











జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22

బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

భద్రాచలంలో కమ్మ సత్రం నందు ఏర్పాటు చేసిన ఆదర్శ రైతు శ్రీ పో టు. రంగారావు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం. వెంకటరావు మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టి వ్యవసాయం చేసుకుంటూ ఐటీసీ కంపెనీలో కాంట్రాక్టర్ గా పనిచేసే యూనియన్ తరపున తెలుగుదేశం పార్టీ పక్షానఎన్నికల్లో ఐటీసీ కాంట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికై కార్మికులకు సేవలందించిన రోజులను గుర్తుచేస్తూ ప్రముఖ కాంట్రాక్టర్ శ్రీ పోటు రంగారావు గారికి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమ్మ సత్రం నిర్వాహకులు, రైతులు, కార్మికులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఛత్తీస్ గడ్ ఎన్కౌంటర్ మృతుడు కోహెడ మండల వాసి

**-మృతుడు ఖాతా రాంచంద్రారెడ్డి**
**-మరో మృతుడు కడారి సత్యనారాయణ రెడ్డి**

జనసముద్రం న్యూస్ కోహెడ
సెప్టెంబర్ 22: (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన ఖాతా రామచంద్ర రెడ్డి అనే మావోయిస్టు ఎన్కౌంటర్లో మృతి చెందినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సిఆర్పిఎఫ్ బలగాలతో చత్తీస్గఢ్లో అడవుల్లో క్యూబింగ్ ఉధృతం చేసింది. పలువురు అగ్రశ్రేణి నాయకులతోపాటు పలువురు మావోయిస్టులు గత నాలుగైదు నెల నుండి పెద్ద సంఖ్యలో మృత్యువాత పడ్డారు.
ఈ కోవలో సోమవారం జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు కేంద్ర కమిటీ దళ సభ్యుడు అయిన కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన కట్ట ( ఖాతా) రామచంద్రారెడ్డి ఎలియాస్ రాజు తో పాటు మరో వ్యక్తి మృతి చెందాడు. అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావు పల్లి గ్రామానికి చెందిన కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోసఅనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మృతి చెందినట్లు ధృవీకరించారు.
ఈ మేరకు ఆయన తాలూక ఫోటోలను కుటుంబ సభ్యులకుపోలీసులు అందించే రూఢీపరచుకున్నారు. ఖాతా రామచంద్ర రెడ్డి 35 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి మావోయిస్టు భావజాలానికి ఆకర్షతుడై ఉద్యమం లోకి వెళ్ళాడు.




RAJU @ Katta Ramachandra Reddy
Central Committee Member (CCM)
CPI (Maoist)

మండలంలోనివరికోలు గ్రామంలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సమయంలో దళంలో కలిసి చురుకుగా కార్యక్రమాల్లో పాల్గొని అంచలంచలిగా ఎదిగే రాష్ట్ర కేంద్ర కమిటీల్లో అగ్ర శ్రేణి నాయకుల్లో ఒకరుగా ఎదిగారు. సుమారు 62 సంవత్సరముల వయస్సు కలిగిన ఈయన తీగలకుంట పల్లెలోని సాధారణ వ్యవసాయ కుటుంబంలో ఖాతా మల్లారెడ్డి వజ్రమ్మ దంపతులకు జ్యేష్ఠ పుత్రుడిగా జన్మించారు. విద్యార్థి దశలో చురుకైన వ్యక్తిగా ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించారు.
అదే సమయంలో శాంతి ప్రియ అనే అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకొని ఆ తర్వాత రెండు సంవత్సరములకుభార్యాభర్తలుఇరువురుఅజ్ఞాతంలోకి వెళ్లారు. వీరికి రాజా చంద్ర అనే కుమారుడు, స్నేహ చంద్ర అనే కూతురు ఉంది. సుమారు 10 సంవత్సరముల క్రితం శాంతి ప్రియ సచ్చందంగా లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిపోయింది. ప్రస్తుతం ఆమె హైదరాబాదులో పిల్లలతో నివసిస్తుంది.అయితేకట్ట ఎలియాస్ ఖాతారామచంద్ర రెడ్డి ఎన్కౌంటర్లో హతముడయ్యాడనే వార్త ప్రచారమాధ్యమాల ద్వారా తెలియడంతో గ్రామంలో విషాదఛాయలు అలవకున్నాయి. కుటుంబ సభ్యులు ముఖ్యంగా వయో వృద్ధులైన తల్లిదండ్రులు బోరున విలపించారు. వీరి చిన్న కుమారుడు వెంకట్ రెడ్డి వయోధికులైన తల్లిదండ్రులనకు సేవలందిస్తూ గ్రామంలోనే ఉన్నారు.
మావోయిస్టు చరిత్రలో అగ్రశ్రేణి నాయకుడిగా ఎదిగి ప్రస్తుతంఅత్యవసపడ్డాడన్న వార్తతో కుటుంబంలోనూ గ్రామంలోనూ విషాదఛాయలు అలవకున్నాయి.




## పలు సమస్యలపై ఎమ్మార్వో కు వినతి



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22

గంగారం మండల కేంద్రంలో ఈ రోజు ఉదయం యూరియా కొరతను తీర్చాలని. పత్తి దిగుమతి సుంకం తగ్గింపు సరికాదని భూ భారతి లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం అందించడం జరిగింది.యూరియాను కేంద్రం బాధ్యత యుతంగా రాష్ట్రాలకు సరిపడ సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వం అమెరికా.ఇంగ్లాండ్.దేశాల నుండి వచ్చే పత్తి దిగుమతి సంఘం 11%తగ్గించడం భారత రైతాంగానికి తీవ్ర నష్టం తెస్తుంది.రైతులు ఇంకా అప్పుల పాలవుతారని తెలిపారు.
ఈకార్యక్రమంలోపూనెంప్రభాకర్. ఎఐయుకె ఎస్. జిల్లా అధ్యక్షులు.
పూనెం రవికుమార్.టి యుసిఐ జిల్లా నాయకులు జెజ్జరీ రాము రైతు నాయకులు.సిద్దబోయిన రాము రైతు.
సురేందర్.లక్ష్మయ్య.వెంకటయ్య.లు పాల్గొన్నారు.

## దేవరకొండ దర్గా భూముల అక్రమణ పై ఆందోళన





జనసముద్రం న్యూస్ సెప్టెంబర్.22 నల్గొండ జిల్లా. దేవరకొండ

దేవరకొండ పట్టణంలో సర్వే నం. 405లోని హజరత్ సులేమాన్ షావలి దర్గా భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి, యదేచ్ఛగా నిర్మాణాలు చేపట్టిన సంఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
పలు సార్లు ఫిర్యాదులు అందించదగ్గా, స్థానిక రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులు ఇంకా ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు గుర్తిస్తున్నారు.
ఆక్రమణదారులు దౌర్జన్యానికి సిద్ధంగా ఉన్నారని, పట్టణ స్థాయి పెద్దలు కొందరికి మద్దతు చూపుతున్నారని స్థానికులు చెబుతున్నారు.
ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు సర్వే నం. 405 దర్గా భూములు, ఇనాం, వక్ఫ్ భూముల్లోని అక్రమ ఆక్రమణలను తక్షణమే తొలగించి, భవిష్యత్తులో ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని.అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే సామాజిక స్థాయి సమస్యలు మరింత పెరగవచ్చని స్థానికులు మరియు దర్గా ముతవల్లీలు తెలిపారు.

## శాలిపేట్ గ్రామంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

జనసముద్రం న్యూస్ ,,సెప్టెంబర్ 22,
చిన్నశంకరంపేట మండలంమెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం శాలిపేట్ గ్రామంలో 28వ వార్షికోత్సవాని పురస్కరించుకొని ఘనంగాశరన్నవరాత్రిఉత్సవాలనుప్రారంభించరు. అందులో భాగంగా మొదటి రోజు బాలా త్రిపుర సుందరీదేవిరూపంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.





## మిర్జాపల్లి లో దూడపై అత్యాచారం

జనసముద్రం న్యూస్, చిన్నశంకరంపేటమండలం,సెప్టెంబర్22, మెదక్ జిల్లా

చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని మిర్జాపల్లి గ్రామానికి చెందిన మల్లకొల్ల సిద్ధరాములు బర్రెలను దూడలను మిర్జాపల్లి గ్రామ శివారులో గల రోజు వారిలాగే తన షెడ్డులో కట్టివేయగా ఆదివారం రాత్రి ఒక కంపెనీలో పని చేసే బీహార్ రాష్ట్రానికి చెందిన రోహిత్ అనే కార్మికుడు ఒక దూడపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇట్టి విషయాన్ని సీసీ కెమెరాలలో గమనించిన యజమాని సిద్ధిరాములు రోహిత్ ను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పచెప్పాడు. బర్రెల షెడ్డు దగ్గర ఓ మొబైల్ ఫోన్ కూడా దొరకడం జరిగింది.సోమవారం ఉదయం చిన్నశంకరంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగమే స్మార్ట్ కార్డులు: మండ్ల రామాంజనేయులు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన టెక్నాలజీతో అభివృద్ధి చెందుతుందని అందులో భాగమే స్మార్ట్ కార్డు కూడా తీసుకురావడం జరిగిందని లక్కిరెడ్డిపల్లి మండల డీలర్ల సంఘ అధ్యక్షుడు, రాష్ట్ర ముదిరాజ్ సాధికారకమిటీసభ్యులు మండల రామాంజనేయులు పేర్కొన్నారు.
లక్కిరెడ్డిపల్లి మండలంలోని కుర్నూతల గొల్లపల్లిలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను కొత్త ఈ పాస్ మిషన్ల పంపిణీ చేయడం జరిగింది.
ఈసందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ...
ప్రతి లబ్ధిదారుడు నెల రోజుల్లో ఎప్పుడైనా వారి వీలు సమయంలో రేషన్ డిపోల ద్వారా పొందవచ్చు అన్నారు. 60 సంవత్సరాలు పైబడిన, మరియు వికలాంగులకు, బెడ్ రెస్ట్ తీసుకుంటున్నవారికి, రేషన్ డీలరే ఇంటి వద్దకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందనారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ నాయకులు గంగాల శ్రీనివాసులు, మనపాటి నాగరాజు, గంగాల చంద్ర, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.






Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram